
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
జిల్లా వార్తలు
5
గురువారం 12 డిసెంబరు 2024





కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

ఎల్‌పీఎం గుదిబండ..!

- వైసీపీ హయాంలో తెచ్చిన విధానంతో రైతులకు అవస్థలు
- తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్లు.. ఖజానాకు ఆదాయం కోత
- కూటమి ప్రభుత్వం వచ్చినా అదే దుస్థితి
- ఎల్‌పీఎం నంబరు కోసం రెవెన్యూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు
- ఉమ్మడి జిల్లాలో 2,500కు పైగా రిజిస్ట్రేషన్లు పెండింగ్

కర్నూలు, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): శాశ్వత భూ హక్కుల పేరిట గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్‌పీఎం) విధానం రైతుల పాలిట గుదిబండగా తయారైంది. దశాబ్దాల కాలంగా ఉన్న సర్వే నంబర్ల స్థానంలో ఎల్‌పీఎం తీసుకురావడంతో సబ్ రిజిస్ట్రార్లకు కొత్త సమస్య తలెత్తింది. రిజిస్ట్రేషన్ విలువ ఖరారులో స్థిర నిర్ణయానికి రాలేకపోతున్నారు. భూముల క్రయ విక్రయాలకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రీసర్వేకు ముందు ఒక రైతులకు వివిధ ప్రాంతాల్లో భూములు ఉంటే వేర్వేరు సర్వే నంబర్లు ఉండేవి. ఆ భూములు ఉండే ప్రాంతాలను బట్టి రిజిస్ట్రేషన్ విలువల్లో హెచ్చుతగ్గులు ఉండేవి. రీసర్వే తరువాత వేర్వేరు చోట్ల భూములన్నింటినీ కలిపి ఒకే ఎల్‌పీఎం నంబరు ఇచ్చారు. పక్కపక్కనే ఉన్న ఐదారుగురు రైతుల భూములన్నింటికీ ఒకే ఎల్పీఎం నంబరు ఇచ్చారు. ఆ నంబర్ల మేరకే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రిజిస్ట్రేషన్ల కోసం వెళితే.. ఎల్‌పీఎం నంబరులో ఎంత విస్తీర్ణం ఉందో అంతటికీ రిజిస్ట్రేషన్ విలువ చూపుతోంది. మొత్తం భూమి విస్తీర్ణం సెలెక్ట్ చేస్తుంది. సాంకేతిక సమస్యల కారణంగా ఆర్థిక ఇబ్బందులతో భూములు అమ్ముకున్న రైతులు.. కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఎల్‌పీఎం సమస్యతో దాదాపు 2,500కు పైగా రిజిస్ట్రేషన్లు ఆగిపోయి ఖజానాకు రావాల్సిన రూ.55 కోట్లకు పైగా రాబడి కోల్పోవాల్సి వచ్చింది.



సాగు భూములు

రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా చేసిన నిర్ణయాలు రైతుల పాలిట శాపంగా మారాయి. రీ సర్వే పేరిట దశాబ్దాలుగా ఉన్న సర్వే నంబర్ల స్థానంలో ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్‌పీఎం) నంబర్లు తీసుకొచ్చింది. రెవిన్యూ రికార్డుల ప్రకారం కర్నూలు జిల్లాలో 472 రెవిన్యూ గ్రామాలు ఉంటే 252 గ్రామాల్లోనూ, నంద్యాల జిల్లాలో 462 రెవిన్యూ గ్రామాలకు గానూ 215 గ్రామాల్లో రీ సర్వే చేశారు. సర్వే చేసిన గ్రామాల్లో ఎల్‌పీఎం నంబర్లు కర్నూలు జిల్లాలో 65 వేలు, నంద్యాల జిల్లాలో 75 వేలకు పైగా ఖాతాలకు ఇచ్చారు. ప్రస్తుతం భూములు క్రయవిక్రయాలు జరిగితే ఈ ఎల్‌పీఎం నంబర్ల ద్వారానే రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉంది. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. పక్కపక్కనే భూములు ఉన్న రైతులు అందరికి ఒకే ఎల్‌పీఎం నంబరు ఇవ్వడం, సబ్ డివిజన్ చేయకపోవడంతో రిజిస్ట్రేషన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్లూరు మండలం ఏ. గోకులపాడు గ్రామంలో ఓ రైతు తనకున్న పదెకరాల పొలంలో ఐదు ఎకరాలు కర్నూలు నగరంలోని ఓ వ్యక్తికి విక్రయించాడు. అగ్రిమెంట్ గడువు ముగుస్తుండడంతో రిజిస్ట్రేషన్ కోసం కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళితే.. ఆ ఎల్‌పీఎం నంబరులోని పూర్తి విస్తీర్ణం సెలెక్ట్ అవుతుంది. ఆదోని మండలం కపటి గ్రామానికి చెందిన ఓ రైతు పొలం అమ్మాడు. నెల రోజుల క్రితం రిజిస్ట్రేషన్ కోసం ఆదోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు వెళితే.. ఆ రైతుతో పాటు ఎల్‌పీఎం నంబరు పరిధిలో ఉన్న ఐదారుగు రైతుల భూమి కూడా సెలెక్ట్ అయింది. సబ్ డివిజన్ చేసి కొత్త ఎల్‌పీఎం నంబరు తెచ్చుకునే వరకు రిజిస్ట్రేషన్ చేయలేమని తేల్చేశారు. ఎల్‌పీఎం నంబరు కోసం తహసీల్దారు కార్యాలయం చుట్టు తిరుగుతున్నా ఫలితం శూన్యం.


మిగతా 6లో..



మెరిసిన తారలు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): కర్నూలులో సినీ తారలు మెరిశారు. ఓ ప్రముఖ షాపింగ్ మాల్ ప్రారంభం సందర్భంగా సార్ సినిమాలో నటించిన సంయుక్త మీనన్, లక్కీ భాస్కర్ మూవీలో నటించిన మీనాక్షి చౌదరి బుధవారం నగరానికి విచ్చేశారు. వీరిని చూడడానికి ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సందడి నెలకొంది.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల




కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బుధవారం ప్రకటించారు. 2025 సంవత్సరం మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. 17న ఫస్ట్ లాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీషు, 24న గణితం, 26న ఫిజిక్స్, 28న బయాలజీ, 31న సోషల్ స్టడీస్ పరీక్షలు ఉంటాయి. కర్నూలు జిల్లాలో 521 ఉన్నత పాఠశాలలల నుంచి 37 వేల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. ఇప్పటికే పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 80 శాతం సిలబస్ పూర్తి చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు జిల్లా విద్యాధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

కోడి గుడ్డు ధర పైపైకి..!

- రిటైల్‌గా రూ.7 నుంచి రూ.8
- వినియోగదారులపై భారం


కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కోడిగుడ్ల ధర రోజురోజుకూ పైపైకి పోతోంది. గత సంవత్సరం ఇదే సమయానికి ఒక గుడ్డు ధర రూ.5ఉండగా.. ప్రస్తుతం రూ.7 నుంచి రూ.8 పలుకుతోంది. గత వేసవిలో గుడ్ల ఉత్పత్తి పడిపోగా ఎండ వేడిమికి దాదాపు లక్ష కోళ్లు మృతి చెందాయి. పౌల్ట్రీ పరిశ్రమకు సుమారు రూ.50 నుంచి రూ.60 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఇదిలా ఉండగా.. కోళ్లకు మేతగా వినియోగిస్తున్న మొక్కజొన్న టన్ను ధర పెరిగింది. టన్ను రూ.22 వేల నుంచి రూ.24 వేలు, నూకలు రూ.18 వేల నుంచి రూ.22 వేల దాకా పెరిగాయని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు. మొత్తం మేత ధర టన్ను రూ.26 వేల వరకు పెరగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పెరిగిన నిర్వహణ వ్యయంతో ప్రస్తుతం గుడ్డు ఉత్పత్తి వ్యయం రూ.5కు చేరుతోందని, ప్రస్తుతం ఒక గుడ్డు ధర రూ.7కు పెరగడం వల్ల కొంత గిట్టుబాటు అవుతున్నట్లు వారు చెబుతున్నారు. కరోనా తర్వాత గుడ్ల ఉత్పత్తి భారీగా తగ్గిపోయి పౌల్ట్రీ రైతులు ఇప్పటికీ కోలుకోలేదు. ప్రస్తుతం ఉన్న కోడిగుడ్డు ధర ఆశాజనకంగా ఉన్నా రైతుకు అందుతున్నది తక్కువనే చెప్పాలి. ఈ ధర ఇలాగే ఐదు నెలల వరకు ఉంటే తమకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని పౌల్ట్రీ రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య వినియోగదారులు మాత్రం గుడ్డు ధర పెరుగుతుండటంపై తీవ్ర ఆందోలన చెందుతున్నారు.



పంటలకు మరో తుఫాన్ గండం

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మరో వాయుగుండం కర్నూలు జిల్లా రైతాంగాన్ని నష్టపరిచే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వారం కిందట ఫెంగల్ తుఫాన్‌తో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలన్నీ నీటి పాలై దిగుబడి పూర్తిగా తగ్గిపోయి ఉమ్మడి జిల్లా రైతులు నష్టపోయారు. ఇప్పుడిప్పుడే వానగండం నుంచి తేరుకున్న రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గోరుచుట్టుపై రోకటి పోటులా బంగాళాఖాతంలో మరో తుఫాన్ ఏర్పడబోతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో కలెక్టర్ పి.రంజిత్ బాషా రైతులను అప్రమత్తం చేయాలని, చేతికొచ్చిన పంటలు నీటి పాలు కాకుండా కాపాడాలని వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని, పంట కోతలకు రైతులు సిద్ధం కాకుండా వాయిదా వేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.





అవుకు రిజర్వాయర్

చెంతనే నీరు.. అందని తీరు..!

- దెబ్బతిన్న పంట కాలువలు
- ప్రశ్నార్థకంగా చివరి ఆయకట్టు

బనగానపల్లె, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎస్సార్బీసీ (శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్) ద్వారా 1,53,936 ఎకరాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎస్సార్బీసీ కాలువలు, పంట కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్మించింది. 2000 సంవత్సరం నాటికి పనులు పూర్తయ్యాయి. 2002 నుంచి ఎస్సార్బీసీకి నీరు విడుదల చేయడంతో సాగు నీరు పారుతోంది. బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాలతోపాటు పాణ్యం, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాల్లో 1,53,936 ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. అయితే ప్రధాన కాల్వలు దెబ్బతినడం, పంట కాల్వలు లేకపోవడంతో ఆయకట్టుకు నీరు అందడం లేదు. ప్రస్తుతం సుమారు 42 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నేటికీ సాగు నీరు అందడం లేదు.

రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం

గోరుకల్లు రిజర్వాయర్లలో 12.44 టీఎంసీల నీటిని నిల్వ ఉండాలి. అవుకు రిజర్వాయర్‌లో 4.148 టీఎంసీల నీటిని నిల్వ ఉంచాలి. అలాగే గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం వల్ల చుట్టుపక్కల గ్రామాల్లోకి నీరు ఉబుకుతుండడంతో నేటికీ 12.44 టీఎంసీలకు మించి నీటిని నిల్వ ఉంచడం లేదు.

అవుకు రిజర్వాయర్‌లో మాత్రం పూర్తి స్థాయిలో నిల్వ ఉంచుతున్నారు.

మిగతా 6లో





బనగానపల్లెలో పారుతున్న ఎస్సార్బీసీ కాలువ

కరాటేలో దిట్ట.. రిదా రేష్మీ..

● అంతర్జాతీయ స్థాయిలో రజతం ● జాతీయ స్థాయిలో బంగారు పతకం



మెడల్స్‌తో రేష్మీ





మద్దికెర, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మద్దికెరలోని కరాటేలో దిట్ట రిదా రేష్మీ అంతర్జాతీయ స్థాయిలో రజిత పతకం సాధించింది.. జాతీయ స్థాయిలో బంగారు, వెండి పతకాలు సాధించడంతో పాటు ప్రశంసా పత్రాలు అందుకుని పలువురి చేత శభాష్ అనిపించుకుంది. గ్రామానికి చెందిన రషీద్, రేష్మా జైబూన్ దంపతుల ఒక్కగానొక్క కూతురు రిదా రేష్మీ ప్రైవేటు పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. అయితే.. ఆరేళ్ల వయస్సు నుంచే కరాటే మీద దృష్టి సారించింది. హైదరాబాదులో కోచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతోంది. జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించడమే కాకుండా జాతీయ స్థాయిలో కరాటేలో ప్రతిభ కనబరుస్తూ వచ్చింది. ఈ ఏడాది గోవాలో అంతర్జాతీయ స్థాయిలో ఈ ఏడాది సెప్టెంబరు 14, 15 తేదీల్లో జరిగిన కరాటే పోటీల్లో మలేషియాతో పోటీ పడి రజిత పతకాన్ని సాధించింది. అలాగే ఈ ఏడాది సెప్టెంబరు 28, 29 తేదీల్లో బెంగుళూరులో జరిగిన సబ్ జూనియర్ కేటగిరీల్లో అంతర్జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకాన్ని సాధించింది. రిదా రేష్మీ ఏడేళ్ల వయస్సులోనే వైట్ బెల్ట్, ఎల్లో బెల్ట్, బ్లూబెల్ట్, గ్రీన్ బెల్ట్, రెడ్ బెల్ట్ నుంచి బ్లాక్‌బెల్ట్‌కు చేరుకుంది. ఈ ఏడాది డిసెంబరు ఆఖరులో జరిగే కరాటే పోటీల్లో తన సత్తా చాటేందుకు శిక్షణ పొందుతున్నదని ఆమె తల్లిదండ్రులు తెలిపారు.

దేశానికి పేరు తీసుకువస్తా

మా అమ్మ నాన్న, గురువు ప్రోత్సాహంతో కరాటేలో మరింతగా రాణిస్తా. చిన్నప్పటి నుంచి చదువుతో పాటు కరాటే నేర్చుకుంటున్నా. డిసెంబరు ఆఖరులో బెంగళూరు లేదా గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ పొందుతున్నాను.

- రిదా రేష్మీ, కరాటే, బ్లాక్‌బెల్ట్, మద్దికెర



పోటీల్లో పాల్గొన్న రిదా రేష్మీ

డిగ్రీ పరీక్షల్లో 13 మంది డిబార్

కర్నూలు అర్బన్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో 1, 5 సెమిస్టర్ పరీక్షల్లో 13 మంది విద్యార్థులు డిబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధ వారం జిల్లాలోని 64 పరీక్షా కేంద్రాల్లో మొదటి సెమిస్టర్‌లో 10,135 మందికి 8,875, 5వ సెమిస్టర్‌లో 4,424 మందికి గానూ 3,935 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

సీఎం సదస్సుకు ఎస్పీ బిందుమాధవ్



కర్నూలు క్రైం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం నిర్వహించేఎస్పీల సదస్సుకు ఎస్పీ బిందుమాధవ్ విజయవాడకు వెళ్లారు. ఎస్పీలతో ముఖ్యమంత్రి శాంతిభద్రతలపై చర్చించనున్నారు. జిల్లాలో సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, వాటికి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు పలు అంశాలపై ఎస్పీ ఈ సదస్సులో చర్చించనున్నారు.

శాశ్వత అన్నప్రసాద వితరణకు విరాళం



దాతకు స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేస్తున్న ఏఈవో స్వాములు

శ్రీశైలం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహా క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ పథకానికి హైదరాబాద్‌కు చెందిన అవుతపల్లి శ్రీనివాసరావు అనే భక్తుడు కుటుంబ సమేతంగా కలిసి రూ. 1,01,116 విరాళాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. దాతకు దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రం, స్వామి, అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.

పీవోడీటీటీగా డాక్టర్ సుదర్శన్‌బాబు



నియామక పత్రాన్ని అందిస్తున్న డీఎంహెచ్‌వో

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వైద్యఆరోగ్య శాఖ కర్నూలు పీవోడీటీటీగా డా.సి. సుదర్శన్‌బాబు నియమితులయ్యారు. కృష్ణా జిల్లా గుడివాడ పీపీ యూనిట్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పని చేస్తున్న డా.సి. సుదర్శన్‌బాబుకు ఈ నెల 4వ తేదీ విజయవాడలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. పద్మావతి కౌన్సెలింగ్ నిర్వహించారు. డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పదోన్నతి ఇచ్చి నంద్యాల జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారితోపాటు కర్నూలు పీవోడీటీటీగా నియమిస్తూ పోస్టింగ్ వేశారు. ఈ మేరకు బుధవారం కర్నూలు డీఎంహెచ్‌వో డా.ఎల్. భాస్కర్ సమక్షంలో పీవోడీటీటీగా బాధ్యతలు చేపట్టారు.

జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా డాక్టర్ బాలప్రకాష్ రావు

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన డా.బాలప్రకాష్‌రావు కర్నూలు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి నియమితులయ్యారు. ఈ మేరకు డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది ద్వారక తిరుమల నుంచి కర్నూలు డీఐవోగా రానున్నారు.

కంది సాగు వివరాలు నమోదు చేసుకోండి

నంద్యాల రూరల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కంది పంట సాగు చేస్తున్న రైతులు సమీపంలోని రైతుసేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ కోరారు. బుధవారం ఆయన కార్యాలయంలో కంది కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా గుర్తించి ఖరీఫ్ 2024 లోని కంది పంటను ప్రభుత్వం నాఫెడ్ ఆధ్వర్యంలో మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 51,099 మంది రైతులు 43,000 హెక్టార్లలో పంట నమోదు చేసుకున్నారని, 54,725 మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చునని అంచనా వేశామని తెలిపారు.

724 అర్జీలు స్వీకరణ

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 26 గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 724 అర్జీలు స్వీకరించామని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ తెలియజేశారు. బుధవారం ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని ఎమ్మిగనూరు మండలం కడమెట్ల గ్రామంలో 186, గోనెగండ్ల మండలం గోనెగండ్లలో 34, నందవరం మండలం ముగతిలో 32, కోసిగి మండలం చిర్తనకల్‌లో 21, మంత్రాలయం మండలం బసలదొడ్డిలో 14, ఆదోని మండలం పెద్దతుంబలంలో 26, ఇస్వి గ్రామంలో 15, హొళగుంద మండలం నెరనిలో 12, కౌతాళం మండలం గుడికంబాలిలో 11, మరాలిలో 7, ఓర్వకల్లు మండలం పూడిచెర్లలో 18, కల్లూరు మండలం యాపర్లపాడులో 21, వెల్దుర్తి మండలం వెల్దుర్తిలో 53, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో 78, కర్నూలు రూరల్ మండలం ఈ-తాండ్రపాడు గ్రామంలో 12, గూడూరు మండలం నాగులాపురంలో 13, సి.బెళగల్ మండలం కొత్తకోటలో 6, పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లో తుగ్గలి మండలం చెన్నంపల్లిలో 12, క్రిష్ణగిరి మండలం ఎరుకులచెరువ గ్రామంలో 12, ఆలూరు మండలం హత్తిబెళగల్‌లో 39, చిప్పగిరి మండలం బెల్దోనలో 34, ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో 14, హాలహర్వి మండలం విరుపాపురంలో 9, గోలగోట గ్రామంలో 6, కుర్లైహళ్లిలో 23, దేవనకొండ మండలం కప్పట్రాళ్లలో 6 అర్జీలు వచ్చాయన్నారు.

ఎల్‌పీఎం గుదిబండ..!

(5వ పేజీ తరువాయి)



వివిధ రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన ప్రజలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 24 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఒక్కో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో 75 నుంచి 200కు పైగా ఎల్‌పీఎం నంబర్ల సమస్య వల్ల రిజిస్ట్రేషన్లు ఆగిపోయినట్లు తెలుస్తోంది. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల, డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ.. వంటి ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రీ సర్వే గ్రామాల్లో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సుమారుగా 2,500కు పైగా డాక్యుమెంట్లు ఎల్‌పీఎం నంబర్ల సమస్యతో రిజిస్ట్రేషన్ పెండింగుల్లో ఉంటాయని ఓ అధికారి తెలిపారు. ఇంతకంటే ఎక్కువగా కూడా ఉండవచ్చని అంటున్నారు. కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఒక్కటే 150కి పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తున్నది. ఒక్కో డాక్యుమెంట్ ద్వారా స్టాంప్ డ్యూటీ రూపంలో సగటున రూ.20-25 వేలు వరకు రావచ్చని సబ్ రిజిస్ట్రార్ ఒకరు తెలిపారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న భూములకు ఎక్కువ మొత్తంలో వస్తుందని అంటున్నారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో దాదాపుగా రూ.55 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ రూపంలో ఖజానాకు రావాల్సిన రాబడికి కోత పడినట్లైంది.

ఒకే ఎల్‌పీఎంతో ఎన్నో కష్టాలు

పక్కపక్కనే భూములున్న రైతులకు, వివిధ ప్రాంతాల్లో ఉన్న భూములకు అన్నింటికీ ఒకే ఎల్‌పీఎం నంబరు ఇవ్వడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉదా: కల్లూరు మండలంలోని ఓ గ్రామం రైతుకు హైదరాబాద్-బెంగళూరు వయా కర్నూలు జాతీయ రహదారి వెంబడి ఓ సర్వే నంబరులో కొంత భూమి, అదే గ్రామంలో మరో రెండు మూడు చోట్ల భూములు ఉన్నాయని అనుకుందాం. రీసర్వేకు ముందు ఒక్కో భూమికి ఒక్కో సర్వే నంబరు, ఖాతా నంబరు ఉండేది. రీసర్వే తరువాత అన్ని సర్వే నంబర్లలోని భూములకు ఒకే ఎల్‌పీఎం నంబరు ఇచ్చారు. సహజంగా జాతీయ రహదారి పక్కనే ఉన్న భూమికి రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువగా, గ్రామానికి దూరంగా ఉన్న భూమి రిజిస్ట్రేషన్ తక్కువగా ఉంటుంది. ఒకే ఎల్‌పీఎం నంబరు ఇవ్వడంతో ఆ మొత్తం భూమికి ఒకే రిజిస్ట్రేషన్ విలువ సహా మొత్తం భూమిని సెలెక్ట్ చేస్తుంది. దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. దీని వల్ల భవిష్యత్తులో భూ సమస్యలతో పాటు న్యాయ సమస్యలు తలెత్తుతాయని, క్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కర్నూలుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

జాయింట్ ఎల్పీఎం నంబర్ల వల్ల రిజిస్ట్రేషన్లలో సాంకేతిక సమస్యలు ఉన్నమాట మాట నిజమే. ఐదారుగు రైతులకు ఒకే ఎల్పీఎం నంబరు ఇవ్వడంతో రిజిస్ట్రేషన్ సమయంలో మొత్తం భూమి విస్తీరణం సెలెక్ట్ చేస్తుంది. దీంతో సమస్యలు తలెత్తున్నాయి. సామాన్య రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించాం. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. సర్వే అండ్ సెటిల్మెంట్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా పరిష్కరించాల్సి సమస్య ఉంది. ప్రభుత్వం దృష్టికి మరోసారి తీసుకెళ్తాం. త్వరంలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

- పీజీఎస్ కళ్యాణి, డీఐజీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, కర్నూలు

టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చినా..!


గత జగన్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే రద్దు చేసింది. రీసర్వే సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని రైతులు ఆశించారు. అయితే.. టీడీపీ కూటమి ప్రభుత్వం కొలుదీరి ఆరు నెలలు దాటినా కూడా ఇప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 2.0 ప్రైమ్‌కార్డు వర్షన్ రూపంలో ఎల్‌టీఎం నంబర్ల ద్వారానే రిజిస్ట్రేషన్ చేస్తుండడంతో రైతులు ఇబ్బందులు తప్పడం లేదు. ఎల్పీఎం నంబర్లు కాకుండా పాత విధానం సర్వే నంబర్ల ద్వారానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టాలని, దీంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని మెజార్టీ రైతులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో రీసర్వే చేసిన గ్రామాల్లో దాదాపుగా 1.50 లక్షలకు పైగా జాయింట్ ఎల్పీఎం నంబర్ల వల్ల అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు. రెవిన్యూ సదస్సుల్లో మెజార్టీగా ఈ సమస్యలే అధికంగా వస్తున్నాయి.

ఫిర్యాదుల పరిష్కారంలో మూడో స్థానం

● కలెక్టర్ రంజిత్‌బాషాను అభినందించిన సీఎం చంద్రబాబు
● ఉద్యానవనం పంటలపై దృష్టి సారించాలి
● బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి
● చంద్రబాబు ఆదేశాలు



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రంజిత్‌బాషా



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

కర్నూలు, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచింది. కలెక్టరు పి. రంజిత్‌బాషాను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అమరావతిలోని సచివాలయంలో రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సదస్సు బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజు వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక శాఖ, పౌరసరఫరాలు, మత్స్య శాఖ, అటవి శాఖలతో పాటు వివిధ శాఖల్లో జిల్లా సాధించిన పురోగతి, చేపట్టాల్సిన ప్రగతి పనులపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. అదే క్రమంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి నెల దాదాపుగా 2,500 నుంచి 3 వేలకు పైగా వివిధ సమస్యలతో కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. కొన్ని అక్కడికక్కడే పరిష్కరిస్తే.. కొన్నింటికి వారం పది రోజుల్లోగా పరిష్కారం చూపుతున్నారు. వచ్చే అర్జీల్లో 55-60 శాతం రెవిన్యూ, భూ సమస్యలే ఉంటున్నాయి. వచ్చిన వివిధ ఫిర్యాదులు పరిష్కారంలో గ్రీవెన్స్ రోజే పరిష్కరించినవి 7.23 శాతం, ఎస్ఎల్ఏ స్కోర్‌తో సమస్య పరిష్కారం 19.38 శాతం, గడువులోగా పరిష్కారం 16.72 శాతం, కీలకమైన ఫిర్యాదులు తక్షణ పరిష్కారం 19 శాతం, గడువులో పరిష్కరించినవి 10.42 శాతం. వీటి పరిష్కారంలో జిల్లా పనితీరు 72.77 శాతంతో మూడో స్థానంలో నిలిచింది.

పేదల బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టండి

పేదలకు ఇస్తున్న రాయితీ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా సారించాలని కలెక్టర్లకు చంద్రబాబు ప్రత్యేకంగా సూచించారు. ఉద్యానవన పంట సాగును ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగు లక్ష్యంగా కాగా.. 15,863 హెకార్టర్లు రిజిస్ట్రేషన్ చేశారు. 7,018 హెక్టార్లు ప్రాథమికంగా గుర్తించారు. 1,754 హెక్టార్లకు మాత్రమే పరిపాలన అనుమతులు ఇచ్చారు. జిల్లా 47 శాతంతో 5వ స్థానంలో ఉంది. పశుసంవర్ధక శాఖ సంబంధించి జిల్లాలో 610 గ్రామాలు, 4,73,516 ఇళ్లు ఉంటే.. 230 గ్రామాల్లో 1,81,821 ఇళ్ల సర్వే పూర్తి చేసి 38.40 శాతంతో 6వ స్థానంలో నిలిచింది. పచ్చదనం సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో 351.27 చదరపు కిలోమీటర్లలో అడవులు ఉన్నాయి. అందులో 187.64 చదరపు కిలోమీటర్లలో పచ్చదనం ఉంది. జిల్లా భూవిస్తీర్ణంలో 6.75 శాతం మాత్రమే. ఈ విషయంలో జిల్లా 24వ స్థానంతో సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. ఇలా వివిధ శాఖల పురోగతిపై జిల్లా వారిగా సీఎం చంద్రబాబు సమీక్షించమే కాకుండా దిశానిర్దేశం చేశారు. పచ్చదనం కోసం (గ్రీన్ కవర్) రోడ్లు, కాలువ గట్లు, రైల్వే లైన్, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పురపాలక, పంచాయతీల్లో ఖాళీ స్థలాలు గుర్తించి పచ్చదనం పెంపొందించాలని కలెక్టర్లకు సూచించారు.

చెంతనే నీరు.. అందని తీరు..!

(5వ పేజీ తరువాయి)

ఎస్సార్బీసీ ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, పంట కాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో చెంతనే నీరు ఉన్నా ఆయకట్టు భూములకు పూర్తి స్థాయిలో నీరందడం లేదు. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి ఎస్సార్బీసీ కాలువ ప్రారంభం అవుతుంది. పోతిరెడ్డిపాడు నుంచి గోరుకల్లు రిజర్వాయర్ వరకు ఎస్సార్బీసీ కాలువల నిర్వహణ కొట్టొచ్చి కనపడుతోంది. పోతిరెడ్డిపాడు నుంచి ఎస్సార్బీసీ కాలువ ప్రారంభమవుతుంది. ఎస్సార్బీసీ కాల్వ మొత్తం దూరం 116 కిలో మీటర్లు ఉంది. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి మాత్రం పాణ్యం మండలం నుంచి ఆయకట్టుకు నీరు అందుతోంది. 1,53,936 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉంది. కాని కాల్వల మరమ్మతులు లేకపోవడంతో 42 వేల ఎకరాలకు నేటికీ సాగు నీరందడం లేదు. గోరుకల్లు నుంచి అవుకు రిజర్వాయర్ వరకు 57.7 కిలో మీటర్ల మేర మెయిన్ కెనాల్స్ పూర్తిగా దెబ్బతిన్నాయి. కాల్వలు దెబ్బతినడంతో ఎస్సార్బీసీ మెయిన్ కెనాల్ అవుకు మండలం మెట్టుపల్లె వద్ద రెండు సార్లు, బనగానపల్లె మండలం వెంకటాపురం వద్ద రెండు సార్లు, అలాగే బనగానపల్లె పట్టణం సమీపంలో ఒకసారి ప్రధాన కాల్వలకు గండి పడ్డాయి. అనేక చిన్నచిన్న గండ్లు పడ్డాయి. గండ్లు పడుతుండడంతో నీరు పూర్తిగా వృథాగా పోతోంది. గతంలో బనగానపల్లె పట్టణం సమీపంలోని ప్రధాన కాలువ దెబ్బతినడంతో ఏకంగా బనగానపల్లె పట్టణంలోకి ఎస్సార్బీసీ నీరు ప్రవహించింది. అలాగే పంటలు కూడా దెబ్బతిన్నాయి. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్ వరకు. 57.7 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ వెంబడి వేసిన సిమెంట్ లైనింగ్ పూర్తిగా దెబ్బతింది. కొన్ని చోట్ల ప్రధాన కాలువలో సిమెంట్ లైనింగ్ స్థానంలో పిచ్చిమొక్కలు మొలిశాయి. ఎస్సార్బీసీ ప్రధాన కాలువ నుంచి వచ్చే డిస్ట్రిబ్యూటరీ, ఫీడర్ చానళ్ల ద్వారా పంటల సాగుకు నీరందించాల్సి ఉంది.



ఎస్సార్బీసీ కెనాల్

చివరి ఆయకట్టుకు అందని సాగు నీరు

ఎస్సార్బీసీ ఆయకట్టు మొత్తం 1.53 లక్షల ఎకరాలకుగాను 1.11 లక్షల ఎకరాలకు మాత్రమే పంట కాలువలు ఉన్నాయి. 2000లో పంట కాలువలు తవ్వారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు పంట కాలువలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరు అందక పంటలు పండించుకోలేకపోతున్నారు. 70 శాతం మాత్రమే పంట కాలువలు పూర్తయ్యాయి. బనగానపల్లె మండలంలో 20 వేలకు పైగా ఎకరాలకు సాగు నీరు, మిగతా అవుకు, సంజామల, కోవెలకుంట్ల, మండలాల్లో 22 వేల ఎకరాలకు నేటికీ సాగునీరు అందడం లేదు. పంట కాలువల నిర్మాణం పూర్తి చేయకపోవడమే ఇందుకు కారణం. దీనికి తోడు ఎస్సార్బీసీ డిస్ట్రిబ్యూటరీ కాలువల్లో పూడిక చేరి కంపచెట్లు మొలిచి లైనింగ్ దెబ్బతింది. కాలువల పొడవునా, కట్టలపై కంప చెట్లు మొలిచి దారి కూడా కనబడని పరిస్థితులు ఉన్నాయి. వీటి మరమ్మతుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నారు గానీ నిధులు మంజూరు కావడం లేదు. పంట కాలువలు పూర్తి కాకపోవడంతో 20 సంవత్సరాల నుంచి చివరి ఆయకట్టుకు సాగు నీరు అందడం లేదు. దీంతో చెంతనే నీరున్నా రైతులు పంటలు పండించలేని దుస్థితి ఏర్పడింది.

ప్రతి సమస్య పరిష్కారం కావాల్సిందే

కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు





పాల్గొన్న మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల కల్చరల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి సమస్య పరిష్కారం కావాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండో జిల్లాల కలెక్టర్ల సమావేశం ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత ఆరు నెలల పాలనపైన, భవిష్యత్తు ప్రణాళికలపైనా చర్చించారు. పీజీఆర్ఎస్‌పై కలెక్టర్ల సదస్సులో అధికారుల ఇచ్చిన ప్రజెంటే షన్‌పై ముఖ్యమంత్రి స్పందిస్తూ అధికారులు, కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ముఖ్యమని వారి సమస్యలు వంద శాతం పరిష్కరించాలని, అలాగే ప్రజాప్రతినిధులు తెచ్చిన సమస్యలకు ప్రాధాన్యమివ్వాలని సీఎం చెప్పారు. ప్రతి సమస్యను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాలన్నారు. తమది పొలిటికల్ గవర్నెన్స్ అని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నో ఆకాంక్షలు, ఆశలతో తమను గెలిపించారని, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు తీసుకొని వచ్చినప్పుడు వారిని గౌరవించి, వారు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి

- సాగు నీటి సంఘాల ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కలెక్టర్
- 14న నీటి సంఘాలకు, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు..
- గ్రామాల్లో నోటిఫికేషన్ పబ్లిష్ చేసిన అధికారులు
- జిల్లాలో 123 సాగునీటి సంఘాల్లో 1,212 టీసీ సభ్యులకు ఎన్నిక
- పల్లెసీమల్లో సత్తా చాటేందుకు సిద్ధం అంటున్న రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవం దిశగా అధికార టీడీపీ కూటమి వ్యూహ రచన



ఆస్పరి మండలం ముతుకూరులో నోటిఫికేషన్ పబ్లిష్ చేస్తున్న ఏఈఈ మల్లికార్జున

సాగు నీటి సంఘాల వివరాలు

ప్రాజెక్టు	సంఘాలు
కేసీ కెనాల్	2
తుంగభద్ర ప్రాజెక్టు ఎల్లెల్సీ	58
ఆలూరు బ్రాంచి కెనాల్	6
హంద్రీనీవా కాలువ	3
గాజులదిన్నె ప్రాజెక్టు	12
రాంపురం చానల్ కెనాల్	1
మైనర్ ఇరిగేషన్ చెరువులు	41
మొత్తం	123

14న నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్

టీసీ సభ్యుల నామినేషన్ల స్వీకరణ	: ఉదయం 9.45 నుంచి 10.15 గంటల వరకు
పరిశీలన	: 10.15 నుంచి 10.30 గంటల వరకు
ఎన్నికల ప్రక్రియ	: 10.30 నుంచి 12.30 గంటల వరకు
ఓటింగ్ స్లిప్పుల లెక్కింపు	: మధ్యాహ్నం 1.00 గంటకు
అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక	: 3.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు
డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక	: 17న సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కమిటీ ఎన్నిక

ఎన్నికల సిబ్బంది వివరాలు

డబ్ల్యూయూఏ ఆథరైజ్డ్ అధికారులు	: 123
టీసీ ఎన్నికల సహాయకులు	: 1,212
రిజర్వుడ్ సిబ్బంది (20 శాతం)	: 250
ఓటు హక్కు ఉన్న రైతులు	: 1,32,112
డబ్ల్యూయూఏ ఆయకట్టు(ఎకరాలు)	: 2,20,498.94

కర్నూలు, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికలకు ముచ్చటగా మూడోసారి కలెక్టరు పి. రంజిత్‌బాషా బుధవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. జిల్లాలో 123 సాగునీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూయూఏ), 10 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు నూతన పాలకవర్గం ఎన్నికకు కలెక్టర్ షెడ్యూల్, అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగే గ్రామాల్లో డబ్ల్యూయూఏ ఆథరైజ్డ్ అధికారులు గ్రామస్తుల సమక్షంలో నోటిఫికేషన్ పబ్లిష్ చేసి నోటీస్ బోర్డులో అతికించారు. రాష్ట్ర విభజన తరువాత ఏర్పాటైన టీడీపీ ప్రభుత్వం 2015లో రాష్ట్రంలో సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షుల ఎంపికకు ఎన్నికలు నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో కాలువలు, ప్రాజెక్టులు నిర్వహణ, మరమ్మతులు చేపట్టారు. రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు ఈ కమిటీలు ఎంతోగానో దోహదం చేశాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక 2022లో సాగునీటి ఎన్నికలను రద్దు చేశారు. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే తొమ్మిదేళ్ల తరువాత సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అక్టోబరు 9న రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించగా.. అదే నెల 21న కలెక్టరు రంజిత్‌బాషా నోటిఫికేషన్ జారీ చేశారు. దీని ప్రకారం నవంబరు 29న ఎన్నికల ప్రక్రియ ముగియాల్సి ఉండేది. అయితే.. అసెంబ్లీ సమావేశాల కారణంగా వాయిదా వేశారు. తర్వాత ఫెంగల్ తుఫాన్ కారణంగా మరోసారి వాయిదా పడ్డాయి. 14వ తేది నుంచి నీటి సంఘాల ఎన్నికలు జరుపుతామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ నెల 3న ప్రకటించారు. అందులో భాగంగానే బుధవారం కలెక్టరు రంజిత్‌బాషా నోటిఫికేషన్ జారీ చేశారు.

14న 1,212 టీసీ సభ్యులకు.. 17న డీసీ కమిటీ ఎన్నికలు

కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, పాణ్యం నియోజకవర్గాలలో తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ), గాజులదిన్నె ప్రాజెక్టు, హంద్రీనీవా ప్రాజెక్టు సహా మైనర్ ఇరిగేషన్ చెరువుల పరిధిలో 123 సాగునీటి వినియోగదారుల సంఘాలలో 1,212 ప్రాదేశిక నియోజకవర్గం (టీసీ) సభ్యుల ఎన్నికకు 14న షెడ్యూల్ ఇచ్చారు. టీసీ సభ్యులు ఎన్నికైన తరువాత సాయంత్రం సమావేశమై అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. 17వ తేదిన హొళగుంద, కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, ఎమ్మిగనూరు-డీసీ-5, డీసీ-6, గోనెగండ్ల, కోడుమూరు, కర్నూలు డీసీ-9, డీసీ-10 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను సర్వసభ్య సమావేశం నిర్వహించి ఎన్నిక చేశారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు సమావేశమై తుంగభద్ర దిగువ కాలువ ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంది. అయితే.. ప్రాజెక్టు కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.

పల్లెసీమల్లో వేడి పుట్టించిన నీటి సంఘాల ఎన్నికలు:

సాగునీటి సంఘాల ఎన్నికలు పల్లెసీమల్లో రాజకీయ వేడి రాజేసింది. అధికార టీడీపీ కూటమి పార్టీలు ఈ ఎన్నికలను ఏకగ్రీవం చేసుకోవడానికి రాజకీయ ఎత్తులు వేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు ఆయా గ్రామాల నాయకులతో చర్చించి నీటి సంఘాల్లో టీసీ సభ్యులుగా ఎవరు పోటీ చేయాలో, ఆ తరువాత అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎవరిని ఎన్నుకోవాలో దాదాపుగా ఖరారు చేశారు. ఆదోనిలో బీజేపీ ఎమ్మెల్యే ఉండడంతో అక్కడ అభ్యర్థుల ఎన్నిక ఇంకా ఓ కొలిక్కి రాలేదని తెలుస్తుంది. మిగిలిన నియోజకవర్గాల్లో బీజేపీ, జనసేన నాయకులు కూడా తమకు నీటి సంఘాల ఎన్నికల్లో దమాషా ప్రకారం నీటి సంఘాల అధ్యక్ష పదవులు కేటాయించాలని కోరుతున్నారు. ఏ నియోజకవర్గంలో కూడా ఈ ఎన్నికలపై మూడు పార్టీలు కూర్చొని చర్చించలేదని, టీడీపీ ఎమ్మెల్యేలు, టీడీపీ నియోజవకర్గం ఇన్‌చార్జిలు తమకు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని, బీజేపీ, జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని తమ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని ఆ పార్టీల జిల్లా నాయకులు పేర్కొనడం కొసమెరుపు.

14న టీసీలకు ఎన్నికలు


రుద్రవరం వద్ద తెలుగు గంగ కాలువ

నంద్యాల జిల్లా సాగు నీటి సంఘాల వివరాలు

ప్రాజెక్టు	డబ్ల్యూయూఏ	డీసీ	పీసీ	ఆయకట్టు
కేసీ కెనాల్	52	9	1	162854
ఎస్సార్బీసీ	50	8	1	153034
తెలుగుగంగ	47	8	1	129412
శివభాష్యం	7	0	1	12092
మైనర్ ఇరిగేషన్	104	0	0	40056
మైలవరం	1	0	0	740
మొత్తం	261	25	4	498190

- 17న డీసీ ఎన్నికలు
- జిల్లా వ్యాప్తంగా 261 సాగు నీటి సంఘాలు

నంద్యాల, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 14 టీసీ (టెరిటోరియల్ కానిస్టిట్యుయెన్సీ మెంబర్స్)లకు, అదే రోజు మేజర్, మీడియం ప్రాజెక్టు కమిటీ ఎన్నికను కూడా పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ఇక ఈ నెల 17వ తేదీన డీసీలకు ఎన్నికలు జరుగుతాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 3 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన సాగునీటి సంఘాల ఎన్నికలకు ఎట్టకేలకు నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఎన్నికలు జరిగితే ఆయకట్టు పంట కాలువలు బాగుపడతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అధికారులు సంసిద్ధం..

ఎస్సార్బీసీ, తెలుగు గంగ, కేసీ కెనాల్ ద్వారా నంద్యాల జిల్లాలోని దాదాపు 45,98,190 ఎకరాల ఆయకట్టు ఉంది. రాయలసీమ జిల్లాలోని మిగతా జిల్లాలతో పోలిస్తే ఈ స్థాయిలో కాలువల కింద ఆయకట్టు ఉండటం గొప్ప విషయమే! దీంతో ఇక్కడ రైతులు దాదాపు 3 లక్షలకు పై చిలుకు సంఖ్యలో ఉన్నారు. భూ యాజమాన్య హక్కు ఉన్న వారికే ఓటు హక్కు ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా 261 సాగునీటి సంఘాలు ఉండగా, 2487 టీసీ (ప్రాదేశిక నియోజకవర్గం)లు ఉన్నాయి. ఈ టీసీ సభ్యులు డబ్ల్యూయూఏ (సాగునీటి సంఘాలు) ప్రెసిడెంట్లను, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు. ఆ తర్వాత డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు ఉంటాయి. ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అన్ని సాగునీటి సంఘాలకు ఎన్నికల అధికారిని ఇప్పటికే నియమించారు.

ఆర్‌యూలో ఉద్రిక్తత..

- ఉద్యోగుల మధ్య చిచ్చు రేపిన అంతర్గత బదిలీ

కర్నూలు అర్బన్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీలో ఉద్యోగుల మధ్య బదిలీల చిచ్చు ఉద్రిక్తతకు దారి తీసింది. వర్సిటీలో ఇన్‌చార్జి ఉపకులపతి ఎటువంటి ఉత్తర్వులు లేకుండా అడ్డగోలుగా బదిలీలు చేపట్టారని ఉద్యోగుల ఆరోపణ. ఆరుగురిని తనకు అనుకూలమైన విభాగాలకు బదిలీ చేశారంటూ కొందరు ఉద్యోగులు మండిపడుతున్నారు. తమను కూడా బదిలీ చేయాలని రిజిస్ట్రార్ చాంబర్ వద్దకు చేరుకుని ఉద్యోగులు తమ నిరసన తెలిపారు. స్పందించిన రిజిస్ట్రార్ ఉపకులపతిని సంప్రదించాలని సూచించినట్లు సమాచారం.

49 బన్నూరులో ప్రజాభిప్రాయ సేకరణ

మిడుతూరు, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని 49 బన్నూరు గ్రామంలో మైనింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ గ్రామానికి చెందిన 384 సర్వే నెంబ రులో 55 ఎకరాల్లో ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సమక్షంలో మెస్సర్స్ శిరిడీసాయి లిమి టెడ్ సిలికా శ్యాండ్ క్వార్టజైట్ గని వారు మైనింగ్ కోసం 2006 సంవత్సరంలో దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయంపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ జేసీ విష్ణుచరన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. మైనింగ్ కంపెనీ గ్రామ సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయని కొంత మంది ప్రజలు వ్యతిరేకత తెలిపారు. మరికొంత మంది ప్రజలు మైనింగ్ వారు గ్రామం అభివృద్ధికి సహకరించి గ్రామంలో రోడ్లు, తాగు నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మైనింగ్ ప్రదేశాన్ని జేసీ పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.


ప్రజాభిప్రాయ సేకరణలో జేసీ

తెలంగాణలో వలస కూలీ మృతి

కోసిగి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లెపాడు గ్రామానికి చెందిన ఈడిగ గిడ్డయ్య (29) తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందాడు. భార్యా పిల్లలతో కలిసి వలస వెళ్లిన గిడ్డయ్య మంగళవారం తెలంగాణ రాష్ట్రంలోని మక్తల్ దగ్గర రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. బుధవారం మృతుని స్వగ్రామమైన పల్లెపాడులో అంత్యక్రియలు నిర్వహించారు. పల్లెపాడులో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతునికి భార్య, అనురేఖ, అశ్విక కూతుళ్లు, కొడుకు యువరాజు ఉన్నారు.


గిడ్డయ్య (ఫైల్)

మహిళా కూలీ మృతి

డోన్ రూరల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): డోన్ మండలం ధర్మవరం గ్రామానికి చెందిన మహిళా కూలీ లోకేశ్వరమ్మ (45) ప్రమాదవశాత్తు బుధవారం సాయంత్రం మృతి చెందింది. డోన్ మండలం కొట్లవారిపల్లె గ్రామ ప్రధాన రోడ్డులో ఉన్న ఫల్వలేజర్ ఫౌడర్ ఫ్యాక్టరీలో లోకేశ్వరమ్మ రోజు వారి కూలీకి వెళ్తుండేది. బుధవారం సాయంత్రం ఫ్యాక్టరీలోని కంకరలో ప్రమాదవశాత్తు పడి ఇరుక్కుని మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి భర్త చిన్న మద్దయ్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మహిళా కూలీ మృతి చెందడంతో ధర్మవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జరిగిన సంఘటనపై డోన్ రూరల్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.


లోకేశ్వరి (ఫైల్)

విజయ డెయిరీ చైర్మన్‌పై కేసు నమోదు

రుద్రవరం, డిసెంబరు 11 (ఆంధ్ర జ్యోతి): నంద్యాల విజయ పాల డెయిరీ చైర్మన్ ఎస్.వి. జగన్‌మోహన్‌రెడ్డి పై ఈనెల 7వ తేదీన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. మండలంలోని మాచినేనిపల్లె గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. మాచినేనిపల్లె మిల్క్ సొసైటీ అధ్యక్షుడైన ఎస్.వి. జగన్‌మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలోని పాతూరి వీధిలో శాశ్వత నివాసం ఏర్పరుచుకున్నాడని, కానీ రుద్రవరం మండలంలోని మాచినేనిపల్లె గ్రామంలో ఉంటున్నట్లు తప్పుడు సమాచారం ఇచ్చి పాల సేకరణ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడని రమేష్ గౌడ్ తెలిపారని ఎస్ఐ అన్నారు.

కర్నూలులో సినీ తారల సందడి




చీరలను పరిశీలిస్తున్న సినీ తారలు సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి.. అభిమానులతో సెల్ఫీ

కర్నూలు కల్చరల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో సినీ తారలు సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి సందడి చేశారు. ప్రముఖ వ్యాపార సంస్థ సీఎంఆర్ తన 40వ షాపింగ్ మాల్‌ను కర్నూలులో బుధవారం ప్రారంభించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి వారు విచ్చేశారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలులోని పార్క్ రోడ్డులో ఏర్పాటు చేసిన సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్‌ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్టోరులోని అన్ని రకాల వస్త్రాలను పరిశీలించారు. అందరూ మెచ్చే అన్ని రకాల డిజైన్లు చాలా తక్కువ ధరలకే లభిస్తున్నాయని నిర్వాహకులను అభినందించారు. కర్నూలులో సి.ఎం.ఆర్ లాంటి పెద్ద మాల్స్ రావడం వల్ల మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా సి.ఎం.ఆర్ చైర్మన్ వెంకటరమణకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా కోడుమూరు నియోజకజవర్గం టీడీపీ ఇన్‌చార్జి డి. విష్ణువర్ధన్‌రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మొదట కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎం.ఆర్ ఫౌండర్ అండ్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 4 దశాబ్దాలుగా ఏపీ, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని, తమ 40వ షోరూమ్‌ను కర్నూలులో ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. సి.ఎం.ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్లు లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరల్లో లక్షలలో డిజైన్లు, వేలల్లో వెరైటీలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించారు. షాపింగ్ మాల్‌లో అన్ని రకాల వస్త్రాలు, వాటి క్వాలిటీ చాలా బాగుందని, రిజనల్ ప్రైస్‌లో లభిస్తు న్నాయని చెప్పారు. షాపింగ్ మాల్‌లో అభిమానులు, వినియోగదారులతో సెల్ఫీలు దిగుతూ, తమ నృత్యాలతో సందడి చేశారు.

14న జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణంలో ఉమ్మడి జిల్లాల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కబడ్డీ బాలుర, బాలికల ఎంపిక పోటీలు ఈ నెల 14వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు ప్రథమ నందీశ్వర ఆలయం చామకాలువ దగ్గర నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ ఏపీ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే వారు 1.1.2006 తర్వాత జన్మించిన వారై ఉండాలని, బాలురు 70 కేజీలు, బాలికలు 65 కేజీలలోపు ఉండాలన్నారు. క్రీడాకారులు వచ్చేటప్పుడు ఆధార్, పదో తరగతి మార్కుల జాబితా జిరాక్స్ తీసుకుని రావాలన్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారనీ తెలిపారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సభ్యులు నిమ్మకాయల సుధాకర్, షేక్ మున్నాబాషా, దండే నాగరాజు, సుబ్రహ్మణ్యం, శివలింగమయ్య, సురేష్ నాయుడు, మారెళ్ల నాగరాజు, భరత్ రెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడి మృతి

బనగానపల్లె, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : బనగానపల్లె పట్టణ సమీపంలోని నంద్యాల రహదారిలో రౌండ్స్ సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. పాణ్యం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బాషా(35) తోటి కార్మికులతో కలిసి బనగానపల్లెలో పని ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో రౌండ్స్ సర్కిల్ వద్ద రోడ్డు పక్కన సేద తీరుతున్నాడు. అప్పటికే పక్కనే నిలబడి ఉన్న ఆటో డ్రైవర్ షేక్ హుస్సేన్ బాషాను గమనించకుండా ఆటో ముందుకు కదిలించాడు. దీంతో నిద్రిస్తున్న హుస్సేన్ బాషా పైనుండి ఆటో వెళ్లడంతో మృతి చెందినట్లు ఎస్ఐ దుగ్గిరెడ్డి వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.


మృతి చెందిన హుస్సేన్ బాషా

ముగ్గురు దొంగల అరెస్టు

- రూ.55 వేలు, రెండు తులాల బంగారు, 15 తులాల వెండి స్వాధీనం


దొంగలను చూపుతున్న సీఐ ప్రవీణ్‌కుమారెడ్డి, సిబ్బంది

నందికొట్కూరు రూరల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు పట్టణం ఊరిబయట సవారమ్మగుడి సమీపంలో కేజీ రోడ్డుపై ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు సీఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నందికొట్కూరు ఎస్సై చంద్రశేఖర్, సిబ్బందితో కలిసి ముగ్గురు దొంగలను వల పన్ని పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వీరి వద్ద నుంచి రూ.55 వేల నగదు, 2 తులాల బంగారు గొలుసు, 15 తులాల వెండి పట్టీలను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. పట్టుబడిన దొంగలు నీలి షికారి కమ్నూర్, నీలిషికారి నానాసింగ్, షికారి అవర్‌సింగ్, అలియాస్ అమర్ సింగ్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై గతంలోనే పలు పోలీస్ స్టేషన్‌లలో దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. వారిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టి రిమాండ్‌కు పంపనున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మద్దికెర, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామ శివారులోని హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద ఓ వాహనం, బైకు ఢీకొని పారా హర్ష, అభి అనే యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. బుధవారం గుంతకల్లు నుంచి మద్దికెరకు వస్తున్న వాహనం, మద్దికెర నుంచి గుంతకల్లుకు వెళ్తున్న బైకు ఢీకొన్నాయి. అభి అనే యువకుడి చెయ్యి విరుగగా, హర్ష అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని గుంతకల్లు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. ఒకరిని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఎస్ఐ విజయ కుమార్ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు



మూతబడిన పెట్రోలు బంకు

● కేఎంసీ పెట్రోల్ బంకు నిర్వహణకు అడ్డంకులు
● నెలలో నాలుగు రోజులు బంద్
● ఇబ్బంది పడుతున్న వాహనదారులు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): పాతబస్టాండు సమీపంలో నగర పాలక సంస్థ(కేఎంసీ)కి సంబంధించి పెట్రోల్ బంకు ఉంది. అయితే గతంలో ప్రైవేటు వ్యక్తులు దీని నిర్వహణ చేపట్టే వారు. ప్రధానంగా ఈ స్థలం నగర పాలకకు సంబంధించి కావడంతో గతంలో అద్దె రూపంలో ప్రైవేటు వ్యక్తులు కార్పొరేషన్‌కు చెల్లించే పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో గత సంవత్సరంలో నగర పాలకలోని కొందరు అధికారులు పెట్రోల్ బంకును కార్పొరేషన్ అధ్వర్యంలోనే నడుపుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అప్పటి కమిషనర్ భార్గవతేజను ఒప్పిం చారు. అయితే దానిని పర్యవేక్షించాలంటే సరైన సిబ్బంది కావాలి..అంత సిబ్బంది కార్పొరేషన్‌లో లేరు. దీంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు నెలలో నాలుగు రోజులు పెట్రోల్ బంకు మూతపడుతూనే ఉంది. దీంతో చుట్టుపక్కల ఉండే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● **నిర్వహణ కష్టమే..** నగర పాలక సంస్థకు సంబంధించి గత సంవత్సరం సెప్టెంబరు 11న నగర మేయర్, ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు కమిషనర్ పెట్రోల్ బంకును అట్టహాసంగా ప్రారంభించారు. అనవసరమైన ఖర్చులతో బంకు ఏర్పాటు చేశారు. గతంలో కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న పోలీసు శాఖకు సంబంధించిన పెట్రోలు బంకులో నగర పాలకకు సంబంధించిన వాహనాలు పెట్రోలు వేయించుకునేవారు. అయితే ఇక్కడ ప్రారంభించడంతో ప్రతి రోజూ నగర పాలకకు సంబంధించిన 86 వాహనాలకు సుమారు 1200 లీటర్ల డీజిల్ పోస్తున్నారు. అయితే దీనికి సంబంధించిన బిల్లులను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు పంపడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు.

● **నాలుగు రోజులుగా పెట్రోల్ బంకు బంద్:** పెట్రోల్ బంకు నిర్వహణలో నగర పాలకకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పూర్తి వైఫల్యం చెందారు. దీంతో గత నాలుగు రోజులుగా పెట్రోల్ బంకులో డీజిల్, పెట్రోల్ లేకపోవడంతో బంద్ చేశారు. దీంతో చుట్టుపక్కల ఉండే వాహనదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.



పాతబస్టాండులో మూతబడిన పెట్రోలు బంకు

● **అనుభవం లేని అధికారి.. సమన్వయ లోపం**

నగర పాలకలో వివిధ విభాగాల పట్ల సమన్వయం లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అనుభవం లేని అధికారికి పెట్రోల్ బంకు నిర్వహణ అప్పగించడం పలు విమర్శలు తావిస్తోంది. ఎన్నడూ ఈ విధులు నిర్వహించిన అధికారికి ఇలాంటి పనులు అప్పచెప్పడం ఏమిటని కొం దరు ప్రశ్నిస్తున్నారు. బంకులో పెట్రోల్ పూర్తయిన ప్రతిసారి ఇండెంట్ పెట్టాలి.. అయితే సరైన బిల్లులు ఉంటేనే ఇండెంట్ పెట్టడానికి వీలవు తుంది. ఈ అధికారి తప్పిందం వల్ల నగర పాలకలో ఆడిట్ అధికారి బిల్లులకు సంబంధించి తప్పులు ఉన్నట్లు ప్రతిసారి కొర్రి వేస్తున్నారు. అయినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో పెట్రోలు బంకు నిర్వహణ జరగడం లేదు. అంతేగాకుండా పర్యవేక్షణ రెవెన్యూ విభాగం, బిల్లుల చెల్లింపులు అకౌంట్ సెక్షన్ అప్పగించారు. అయితే ఈ విభాగల మధ్య సమన్వయం కుదరకపోవడంతో ఈ తప్పిదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

బిల్లులను అప్‌లోడ్ చేస్తున్నాం

పెట్రోల్ బంకు నుంచి వచ్చిన బిల్లులను అప్‌లోడ్ చేస్తున్నాం. ఎలాంటి పెండింగ్ బిల్లులు పెట్టడం లేదు. పెట్రోల్ బంకు నుంచి వచ్చిన బిల్లులను సత్వరమే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెల్లిస్తున్నాం. మా వద్ద ఎలాంటి పెండింగ్ లేదు.

- చుండీప్రసాద్, అకౌంట్స్ ఆఫీసర్

కక్షపూరిత చర్యలు మానుకోవాలి: సీఐటీయూ



మాట్లాడుతున్న అంజిబాబు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): కేరళ ప్రభుత్వంపై కేంద్రం కక్షపూరిత చర్యలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు అన్నారు. బుధవారం సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరైనవి కాని, ఆ రాష్ట్రానికి రావాల్సిన ఆర్థిక సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందకుండా చేస్తుందని ఆరోపించారు. కేరళలోని వయనాడు ప్రాంతంలో వచ్చిన విపత్తుతో 400 మంది మరణిం చారని, వారికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సాయం అందించకపోవడం దారుణమన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాకృష్ణ, నాయకులు నరసింహులు, అబ్దుల్‌దేశాయ్, మహ్మద్‌రఫి, సుధాకరప్ప, హుస్సేన్ పాల్గొన్నారు.

16న కలెక్టరేట్ ఎదుట ధర్నా

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 16న కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం పాతబస్తీ కార్యదర్శి జయమ్మ పిలుపునిచ్చారు. బుధవారం కేకే భవన్‌లోని ఐలమ్మ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశల్య యోజన పథకం రజకులకు ఉపయోగపడం లేదని అన్నారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, శేషాద్రి, రాముడు, ఎల్లయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని ఇంజనీరింగ్ కార్మికుల చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం నగర పాలక కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి జే.రమేష్, జిల్లా అధ్యక్షుడు ఎస్.మనోహర్, నగర అధ్యక్షుడు జి.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జావిద్, కాశపోగు జ్ఞానమ్మ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): దూపాడు సమీపంలోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఝాన్సీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జేఎన్‌టీయూ అనంతపురం రామసుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విశ్వవిద్యాలయం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జేఎన్‌టీయూ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాల నుంచి 215 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కర్నూలు అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్‌ఈ ఏఐ కోర్సు మొదటి సంవత్సరం చదువుతున్న చెక్కెం ఝాన్సీ ఎంపికైంది. ఈ నెల 10న కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం కేరళ యూనివర్సిటీలో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననుంది. విద్యార్థిని ఝాన్సీని కళాశాల చైర్మన్ అశోకవర్ధన్ రెడ్డి, సీఈవో డా.హరీష్ కృష్ణ, ప్రిన్సిపాల్ నవీన్, అభినందించారు.

మరమ్మతులు చేయండి: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు కాలనీల్లోని పార్కులు, క్రీడా మైదానాల్లో విరిగిన క్రీడా పరికరాలకు మరమ్మతులు చేపట్టాలని నగర పాలక కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సంకల్‌బాగ్ పార్కు పక్కనున్న కేరీర్ గైడ్ భవనాన్ని డీఈఈ శ్యామ్యూల్ పాల్‌తో కలిసి పరిశీలించారు. అందులో ఆధునికీకరణ పనులకు ప్రతిపాదనలు రూపొందిం చాలన్నారు. అనంతరం 12, 5, 126 సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈ సత్యనారాయణ, డీఈఈలు కృష్ణలత, నరేష్, గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి ఉన్నారు.

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి


మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న వేదిక సభ్యులు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలో తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత డిమాండ్ చేశారు. బుధవారం నగర పాలక కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళ, కల్లుగీత కార్మికులకు పింఛనే జీవనాధారం అన్నారు. కొత్త పింఛన్లు మంజూరు చేయడంతోపాటు పాత పింఛన్లు పునరుద్ధరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మేనేజర్ చిన్నరాముడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శేషమ్మ, రాముడు, నాగన్న, షాలి మియ్యా, సలీం పాల్గొన్నారు.

ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించండి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): నగరంలోని వివిధ కాలనీల్లో రోడ్లపైన అడ్డంగా, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను త్వరగా తొలగించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఎస్.ఉమాపతి అన్నారు. బుధవారం సాయంత్రం అధికారులతో కలిసి వారు నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆనంద్ థియేటర్ సమీపంలో బంగారుపేట, కిసాన్ ఘాట్ రోడ్డు, మదర్‌థెరిస్సా కూడళ్లలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. వీరి వెంట కార్పొరేటర్ శ్రీనివాసరావు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ఓర్వకల్లు, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుం దని తహసీల్దార్ విద్యాసాగర్ అన్నారు. బుధవారం మండలంలోని పూడిచెర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూముల కొలతలు, పట్టాదారు పాసు పుస్తకాలు, ఆన్‌లైన్‌లో భూములు ఎక్కించుట, భూసర్వేలు తదితర వాటిపై 17 అర్జీలను రైతులు సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విద్యాసాగర్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో ఎక్కించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఈవో మద్దిలేటి, సర్వేయర్ శంకర్ మాణిక్యం, వీఆర్వోలు నాగరాజు, బాల మద్దిలేటి, మోహన్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, గ్రామ నాయకులు పుల్లారెడ్డి, పల్లెం తిరుపాలు, ప్రకాశం, శివుడు, శివ, బోయ తిరుపాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు: రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో సర్పంచ్ జె నయోమి, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ రెడ్డి, ఆర్ఐ, వీఆర్‌వోలు, రైతులు పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని కొత్తకోట గ్రామంలో బుధవారం వీఆర్వో శ్రీనివాసులు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ నాగభూషణం, వీఆర్వోలు పాల్గొన్నారు.

కల్లూరు: భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ ఆఫీసర్, సివిల్ సప్లయ్ డివిజనల్ మేనేజర్ నాగసుధ కోరారు. బుధవారం కల్లూరు మండలం యాపర్లపాడు సచివాలయంలో తహసీల్దారు కె.ఆంజనేయులు అధ్య క్షతన చేపట్టిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ప్రజలు వివిద సమస్యలపై 20 అర్జీలను అధికారులకు అందజేశారు. రైతులిచ్చిన ప్రతి దరఖాస్తుకు పరిస్కారం చూపుతామని తహసీల్దారు కె.ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు, సర్పంచు వెంకట్రామిరెడ్డి, టీడీపీ నాయకులు వెంకటరమణ, శివారెడ్డి పాల్గొన్నారు.


పూడిచెర్లలో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

సాయిబాబాకు పూజలు

● దీక్షాధారులకు ముగిసిన మహా భిక్ష


సాయిబాబాకు పూజలు చేస్తున్న సాయి ఆదరణ సేవా సమితి నిర్వాహకులు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): నగరంలోని షిరిడీ సాయిబాబా దేవస్థానంలో శ్రీసాయి ఆదరణ సేవా సమితి నిర్వాహకులు సాయిబాబాకు పూజలు నిర్వహించారు. సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సకల దేవతా దీక్షాపరులకు మహా భిక్ష కార్యక్రమం బుధవారం ముగిసింది. వివిధ దీక్షలు స్వీకరించిన దీక్షాపరులు హాజరయ్యారు. సమితి నిర్వాహకులు రాజ విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు యాదవ్, విశ్వనాథ రెడ్డి, మంజునాథ్, సాయి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం


ప్రసంగిస్తున్న డీవీ రమణ

కర్నూలు కల్చరల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని స్వామి విద్యాప్రకాశానంద గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగిన గీతా జయంతి వేడుకలు బుధవారం ముగిశాయి. నగరంలో సంకల్‌బాగ్‌లోని గీతా ప్రచారధామం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో బుధవారం వెయ్యి మందికి పైగా భక్తులతో సంపూర్ణ భగవద్గీత సహస్ర గళ పారాయణం చేశారు. ఈ సందర్భంగా గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డీవీ రమణ మాట్లాడుతూ గత 38 ఏళ్లుగా నగరంలో భగవద్గీత వ్యాప్తికి కృషి చేస్తున్నామన్నారు.

● ఉపనిషత్తుల సారాంశమే భగవద్గీత... ఉపనిషత్తుల సారాంశమే భగవద్గీత అని విశ్రాంత అధ్యాపకురాలు, ధార్మికవేత్త సద్గురు భాను మతమ్మ అన్నారు. గీతా జయంతి సందర్భంగా సహస్ర గళ పారాయణం అనంతరం ఆమె భక్తులకు ప్రవచన బోధన చేశారు. ఈ సందర్భంగా ఆమె భక్తులు అడిగిన అనేక సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం మైసూరు దత్తపీఠం నుంచి బంగారు పతకం సాధించిన రాయచోటి నాగలక్ష్మిని ఘనంగా సత్కరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు, చిన్మయ మిషన్ ఇన్‌చార్జి మాతా సుప్రేమానంద, గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరు రమణ, సింహాద్రి రమేష్, జగన్, అనంత అనిల్, ఎస్‌జీ మహాబలేష్, నాగోజీరావు, టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

అతిగా బరువు తగ్గడం క్యాన్సర్ లక్షణం

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): అతిగా బరువు తగ్గడం, జ్వరం, అలసట శరీరంలో మార్పులు, అసాధారణ రక్తస్రావం, పుట్టుమచ్చల్లో మార్పులు క్యాన్సర్ లక్షణాలు అని కల్లూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలేష్ కుమార్ అన్నారు. బుధవారం సల్కాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనంలో క్యాన్సర్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. జీర్ణ సంబంధమైన సమస్యలు, మింగుటలో ఇబ్బంది, పుట్టుమచ్చల్లో మార్పులు, బొంగురు గొంతు లక్షణాలు కనిపిస్తే వైద్యున్ని సంప్రదించాలన్నారు. ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చునని, 18 సంవత్సరాలు దాటిన వారందరికీ బీపీ, మధుమేహం, రక్తహీనత, పరీక్షలు, 30 సంవత్సరాలు దాటిన వారికి రొమ్ము, నోటి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చేస్తారన్నారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్.సుధాకర్, పీహెచ్‌ఎన్ నారాయణమ్మ, సరళ, ప్రాజెక్టనిస్టు ఖలీల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శౌర్య దివస్ బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం శౌర్య దివస్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ ప్రాంత సహ కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ ర్యాలీలో వీహెచ్‌పీ, బజరంగ్ దళ్, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ వాటి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన


మోకాళ్లపై నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

గూడూరు, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. బుధవారం గూడూరు నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఇంజనీరింగ్ కార్మికులు ఆరవింద్, ఎ.మధు, దూకేశ్వరరావు మాట్లా డుతూ టెక్నికల్, నాన్ టెక్నికల్‌లకు వేతనం రూ.29,200, రూ.24,500 ఇవ్వాలన్నారు. అలాగే 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను క్రమబద్ధీక రించాలని, సీనియారిటీ ప్రాతిపదికన జీతాలు చెల్లించాలి డిమాండ్ చేశారు. బసవరాజు, షబ్బీర్ బాషా, ఖాజా హుసేన్, జయన్న, అల్లి బాషా, మధు, హరి, అంజి పాల్గొన్నారు.

ఫ్యామిలీ హెల్త్ కార్డు ఆవిష్కరణ



ఫ్యామిలీ హెల్త్ కార్డును ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జి కలెక్టర్ బి.నవ్య మెడికవర్ హాస్పిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డును బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. అనంతరం మెడిక వర్ హాస్పిటల్ కర్నూలు క్లస్టర్ హెడ్ వై.మహేశ్వరరెడ్డి, మార్కెటింగ్ హెడ్ ఎస్.ఖాదర్‌బాషా మాట్లాడారు.

డీఆర్డీఏ వెలుగు సీసీ సంతకం ఫోర్జరీ

బస్తిపాడు గ్రామైక్య సంఘం బ్యాంక్ ఖాతా ఫ్రీజ్‌కు ఏపీఎం లేఖ

కల్లూరు, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలం బస్తిపాడు గ్రామైఖ్య సంఘం బ్యాంక్ ఖాతా ఫ్రీజ్‌కు చిన్నటేకూరు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్‌కు ఈనెల 9న లేఖ రాసినట్లు డీఆర్డీఏ-వెలుగు కల్లూరు ఏపీఎం పుష్పవతి తెలిపారు. ఈ మేరకు బస్తిపాడు బుక్‌కీపర్ నిబంధ నలకు విరుద్ధంగా సీసీ రాముడు సంతకం ఫోర్జరీ చేయడమే కాకుండా గ్రామైక్య సంఘం నిధులను సర్దుబాటు చేసేలా రిజల్యూషన్ ఇచ్చారని వివరించారు. చిన్నటేకూరు బ్యాంక్ మేనేజరు సీసీ రాముడుకు గ్రామైఖ్య సంఘం నిధుల సర్దుబాటు చేసేలా మీ సంతంకం ఉందని తెలుపడంతో విషయం బయటకు వంచిందని ఏపీఎం పుష్పవతి తెలిపారు. రూ.50 వేల నగదు ట్రాన్స్‌ఫర్ చేయాలని బస్తిపాడు వీఓఏ లేటర్ రాశారని, ఈనేపథ్యంలో శాంతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో చర్చించి బ్యాంక్ మేనేజర్‌కు బస్తిపాడు గ్రామైఖ్య సంఘం ఖాతాను ఫ్రీజ్ చేయాలని లేఖ రాసినట్లు ఏపీఎం తెలిపారు.

సాగునీటి సంఘం ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి


మాట్లాడుతున్న మైనర్ ఇరిగేషన్ ఏఈ చెన్నయ్య

గూడూరు డిసెంబరు 11: సాగునీటి సంఘం ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. బుధవారం గూడూరులోని వెలుగు కార్యాలయంలో సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని అయా శాఖల అధికారులు, ఎన్నికలకు కేటాయించిన ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామాంజనేయులు, కోడుమూరు డిప్యూటీ తహసీల్దార్ వి.రామాంజనేయులు మాట్లాడుతూ డబ్ల్యూయూఏ-44 గూడూరు, డబ్ల్యూయూఏ- 50 ఆర్ కానాపురం, డబ్ల్యూయూఏ - 55 కె నాగలాపురం, ఎంఐ ట్యాంక్ కత్వ వాగు చెరువు, తిమ్మాపురం చెరువు ఆర్ కానాపురం సాగునీటి సంఘం ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్, మైనర్ ఇరిగేషన్ ఏఈ చెన్నయ్య, పీఆర్ ఏఈ నాగరాజు, డిప్యూటీ తహ సీల్దార్ ధనుంజయ రెడ్డి, సాగునీటి సంఘం ఎన్నికల అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

సి.బెళగల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తకోట, ఈర్లదిన్నె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు వెంకటేశ్వర్లు, మహమ్మద్‌రఫి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న పీడీ

సి.బెళగల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఉపాధి పనులపై అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించారు. సి.బెళగల్ మండలానికి మంజూరైన పనులకు 2023 సంవత్సరం నుంచి 2024 మార్చి వరకు చేపట్టిన పనులు 1,283 వర్కులకు రూ 11,50,13576 మంజూరయ్యాయి. అయితే మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఫారం పండ్, కాలువ, వంక పూడికతీత పనులు చేపట్టారు. రీకవరి రూ.49,398, జరిమానా కింద రూ47,500 వేసినట్లు పీడీ వెంకటరామయ్య తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ మాధవిలత, ఏపీడీ అల్లీపీరా, ఏపీవో రామన్న, ఈసీ పృధ్వీరాజు పాల్గొన్నారు.

సర్పంచులకు రెండు రోజుల శిక్షణ

కల్లూరు, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): సుస్థిరమైన అభివృద్ధి, లక్ష్యాల స్థానీకరణపై సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు రెండ్రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జి.నాగశేషాచలరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు 12, 13 తేదీల్లో మొదటి బ్యాచ్ సర్పంచులకు, అదేవిధంగా 17, 18 తేదీల్లో రెండవ బ్యాచ్ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టే శిక్షణకు అందరూ హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

కోలా ప్రతాప్‌కు సన్మానం

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఏపీ కరాటే అసోసి యేషన్ అధ్యక్షుడు కోలా ప్రతాప్ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెడల్ సాధించడాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజనేయులు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక డీఎస్ఏ స్టేడియం హాలులో ఏర్పాటు చేసిన అభినందన సభలో కరాటే సంఘం నేతలు, క్రీడాసంఘం ప్రతినిధులు పాల్గొని కోలా ప్రతాప్‌ను శాలువలు, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగపూర్‌లో జరిగిన ఏషియా పెసిఫిక్ సిటీరియా మాస్టర్స్-45, 47 విభా గాల్లో బ్రొంజ్ మెడల్ సాధించడం దేశానికి గర్వమని అన్నారు. కార్యక్ర మంలో క్రీడా సంఘాల ప్రతినిధులు నబీ సాహెబ్, ఆరీఫ్ హుశేన్, చిన్న సుంకన్న, వెంకటేశ్, విజయకుమార్, ఫయాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

కర్నూలు అర్బన్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): నేషనల్ యూత్‌ఫెస్టివల్ -2025 పురస్కరించుకుని ఈనెల 2 నుంచి 5 వరకు వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ, వర్సిటీల స్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్, వ్యాసరచన పోటీల్లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉపకులపతి పీఎస్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ వి.లోక్‌నాథ్ వర్సిటీకి చెందిన షేక్ ఫాతిమా, షేక్ ముస్తఫా, జాస్మిన్‌జహాన్, సోబియా అనే విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎల్ కృపాకర్, డాక్టర్ బి.వెంకటప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు

వెల్దుర్తి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖరవర్మ అన్నారు. బుధవార స్థానిక రామాలయం గుడి వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బలరాంగౌడ్, సుధాకర్‌గౌడ్, సర్వేయర్ హేమంత్‌రెడ్డి, వీఆర్వో ప్రతాప్, పద్మ పాల్గొన్నారు.

హోళగుంద: ప్రభుత్వం రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ కె.సతీష్, డీటీ నిజాముద్దీన్ అన్నారు. బుధవారం నేరణికి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రీసర్వే భూ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈవోఆర్డీ చక్రవర్తి, ఎండోమెంట్ అధికారి నరేంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

చుక్కల భూముల సమస్యలను పరిష్కరించండి



మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు

తుగ్గలి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టాభూములను రికార్డులలో చుక్కల భూములుగా నమోదు చేశారని, వాటిని పరిష్కరించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు కోరారు. బుధవారం చెన్నంపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రత్యేకాధికారి సుధాకర్, తహసీల్దార్ రమాదేవి అర్జీలను స్వీకరించారు. సర్వేయర్ సుధాకర్, ఈవో వీరయ్య, వీఆర్వోలు కృష్ణారెడ్డి, లక్ష్మి, టీడీపీ నాయకులు మాభాషా, రాజేంద్రగౌడు, అక్బర్‌బాషా, కోటేష్‌గౌడు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీ కమిటీనీ వెంటనే నియమించాలని ఎస్టీయూ పురపాలక కమిటీ సభ్యుడు వీరు చంద్రయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మట్లాడుతూ 12వ వేతన సవరణ ఇప్పటికే ఆలస్యమైందన్నారు. 30% మధ్యంతర భృతిని ఇవ్వాలని బకాయిలను విడుదల చేయాలని కోరారు. అర్హతగల ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు.

'టీడీపీ సభ్యత్వంతో బీమా సౌకర్యం'


సభ్యత్వం నమోదు చేయిస్తున్న ఉమాపతినాయుడు

ఆదోని, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రూ.వంద చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల బీమా వస్తుందని టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. బుధవారం కపటి గ్రామంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యకర్తలు మృతి చెందితే పరిహారం వస్తుందని, నిరుపేదల పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశముంటుందన్నారు. సభ్యత్వ నమోదు అక్టోబరు 26నుంచి విజయవంతంగా కొనసాగు తుందన్నారు. డిసెంబరు 2న 60 లక్షల సభ్యత్వాలు కాగా, 8రోజుల్లో 70 లక్షలకు చేరిందన్నారు.రామస్వామి, బాలస్వామి, శివ కుమార్, జీవన్, దేవమని, ఆనంద్, చిన్న ఉసేనప్ప, ఈరన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ

తుగ్గలి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నేటి నుంచి ప్రత్యేక శిక్షణ ఉంటుందని ఎంపీడీవో విశ్వమోహన్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ నేడు, రేపు ఉదయం 9 గంటల నుంచి మండల పరిషత్ భవనంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయసిబ్బందికి, వీఆర్వోలు , విలేజర్ సర్వేయర్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు శిక్షణ ఇస్తామన్నారు. అలాగే ఈ నెల 17, 18 తేదీల్లో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని తప్పక హాజరు కావాలన్నారు.

'అదానీని అరెస్టు చేయాలి'

తుగ్గలి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు చేసిన పారిశ్రామికవేత్త అదానీని అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబీ రసూల్, మండల కార్యదర్శి సుల్తాన్ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ రాముడుకు వినతి పత్రం అందించారు.

కాలనీ.. కహానీ..

- సౌకర్యాలు లేనిచోట ఇచ్చారంటున్న లబ్ధిదారులు
- పునాదులకే పరిమితమైన జగనన్న కాలనీ


మద్దికెరలో కంపచెట్లతో మూసుకుపోయిన జగనన్న కాలనీ

మద్దికెర, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని కొండమ్మ బావి సమీపాన వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరుతో సర్వే నెం.557/2, 5లో 360 మందికి పట్టాలను మంజూరు చేశారు. పది మంది లబ్ధిదారులు పునాదులు వేయగా.. 350 మంది ఇళ్లను నిర్మించుకోలేదు. దీంతో కాలనీ అంతా కంప చెట్లతో నిడిపోయింది.

ఊరికి దూరంగా..

ఊరికి దూరంగా గ్రామ శివార్లలో ఎందుకు పనికి రాని భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో తీవ్రంగా నష్టపోయామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిరుపేదలందరికీ ఇళ్ల నిర్మిస్తామని చెప్పి నెరవేర్చకపోవడంతో లబ్ధిదారులు నిరాశ చెందారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో లబ్ధిదారులు ముందుకు రాలేదు. పునాదులరూ రూ.75వేలు ఖర్చు అవుతుండ టంతో వెనకగడుగు వేశారు. తామే ఇళ్ల నిర్మించి ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నిస్తు న్నారు. రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చి ఇక కనిపించలేదని ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా జగనన్న కాలనీ నిరూపయోగంగా మారింది.

మౌళిక వసతులు కల్పించాలి


జగనన్న కాలనీలో మౌళిక వసతులు కల్పించాలి. పేదలకు పట్టాలు ఇచ్చి వదిలేశారు. సౌకర్యాలు కల్పిస్తే ఇళ్లను నిర్మించుకుంటాం.
- రాఘవేంద్ర, లబ్ధిదారుడు, మద్దికెర.

ఇళ్లు నిర్మించుకోకుంటే పట్టా రద్దు..


ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలి. అలా నిర్మించుకోకుంటే పట్టాను రద్దు చేస్తాం. వెంటనే పనులు మొదలు పెట్టకుంటే పట్టాను వేరే వారికి ఇస్తాం. **- హౌసింగ్ ఏఈ ఉమాకాంత్**

నోటిఫికేషన్ విడుదల

ఆస్పరి, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనట్లు డీటీ రామేశ్వర్ రెడ్డి బుధవారం తెలిపారు. వెంగలాయి దొడ్డి, ముత్తుకూరు, చిన్న హోతూరు, గ్రామాల్లో ఈనెల 14వ తేదీన పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

వీల్ చైర్లు విరాళం

మద్దికెర, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కశాపురం నెట్టికంటి ఆంజనేయ ఆలయానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవిందరెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి జే.రంగనాథరెడ్డి వీల్ చైర్ను విరాళం ఇచ్చారు. బుధవారం ఈవో కే.వాణికి వీరు అందజేశారు. వలిసాహేబ్, ఏఈవో ఓంకారం, వెంకటేశ్వర్లు, నాగేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యారెడ్డి ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పత్తికొండ టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పొదుపు మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం చక్రధర్ సూచించారు. బుధవారం రాఘవేంద్ర గ్రామైఖ్య సంఘం సమావేశం నిర్వహించారు.

న్యాయవాదులు అంకితభావంతో పని చేయాలి


మాట్లాడుతున్న న్యాయాధికారి ఎంఎస్ భారతి

పత్తికొండ టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు అంకిత భావంతో పని చేయాలని పత్తికొండ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎంఎస్ భారతి సూచించారు. పదోన్నతిపై వెళ్తున్న మెను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చసన్మానించారు. న్యాయవాదులు రోజూ కోర్టుకు హాజరై కేసుల పట్ల పరిజ్ఞానం పెంచుకుని, కక్షిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. న్యాయవాదులు నిత్య విద్యా ర్థులుగా ఉండాలన్నారు. తనకు సహకరించిన న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి రాజశేఖర్ నాయుడు, సహాయ కార్యదర్శి వాసు, న్యాయవాదులు సురేష్ కుమార్, సత్యనారాయణ, హల్లన్న, సురేంద్ర, దామోదరాచారి, నరసింహయ్య పాల్గొన్నారు.

ఆదోని ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలి

ఆదోని, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి) : ఆదోని మాత, శిశు ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. బుధవారం విజయవాడలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారి శిరీషకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ఎంసీహెచ్ ఆస్పత్రికి డివిజన్‌లోని 14 మండలాల నుంచే కాకుండా, ఏటా లక్షమంది గర్భిణులు, బాలింతలు వస్తారన్నారు. ఆసుపత్రి కాన్పులలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ విషయంపై సీఎం, మంత్రులతో చర్చించానని ఎమ్మెల్యే అన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

మోహన్‌బాబును అరెస్టు చేయాలి

ఆలూరు, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): మీడియాపై దాడి చేసిన సినీనటుడు మోహన్‌బాబును అరెస్టు చేయాలని ఆలూరుఓల జర్నలిస్టులు డిమాండ్ చేశారు. బుధవారం సీనియర్ జర్నలిస్టు కోటి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డీటీ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీధర్, సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

పత్తికొండ టౌన్: సినీ నటుడు మోహన్‌బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏపీయుడబ్ల్యూజే నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు రంగన్న, అధ్యక్షులు షాలురంగడు, గౌరవ సలహాదారులు నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం మాట్లాడుతూ మీడియా సిబ్బందిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టి రక్షణ చట్టం తేవాలన్నారు.

భూములను కాపాడండి


ఆర్డీవో భరత్‌నాయక్ కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దేవనకొండ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలమకూరులోని ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి జైభీమ్ నాయ కులు కోరారు. ఈ మేరకు బుధవారం పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. 30 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైందన్నారు. విచారణ చేసి, కబ్జాదా రులపై చర్యలు తీసుకో వాలన్నారు. జైభీమ్ ఉపా. ధ్యక్షుడు మునిస్వామి, టైలర్ రాజు, హాజీ, అవినాష్, సంతోష్ ఉన్నారు.

టీబీ బాధితుల దత్తత

ఆదోని టౌన్, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పదిమంది టీబీ బాధితులను ప్రభుత్వ ఉపాధ్యాయుడు నిరంజన్ కుమార్ దత్తత తీసుకున్నారు. వారికి పౌష్టిక ఆహార కిట్లను బుధవారం అందజేశారు. డా.వాణిశ్రీ, డా.సత్యవతి, టీబీ యూనిట్ డాక్టర్ శేఖన్ భాను ఆయను అభినందించారు. ఆహారంతో పాటు రూ.పది వేల మందులను కూడా అందించారన్నారు. సిబ్బంది ఎంపీహెచ్ఎస్ బాబు రాజు, స్వరూప్ రాజ్ కుమార్, లలితమ్మ, మౌనిక, పద్మావతి, శ్రీధర్, సుబ్బమ్మ భాయి, ప్రధానోపాధ్యాయుడు ఫయాజ్ భాష, ఉపాధాయుడు వెంకటేష్ పాల్గొన్నారు.

హంద్రీ నీవా పిల్ల కాలువలను పూర్తి చేయాలి


మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

దేవనకొండ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : హంద్రీ నీవా పిల్లకాలువలు పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. బుధవారం మూగితాత కమ్యూనిటి భవనంలో మండల మహాసభ నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి, సభా ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతరం సీతారాం ఏచూరి, పల్లెదొడ్డి శ్రీరాములు చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, దిగుబడులకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకో వాలన్నారు. ట్రూ అప్ చార్జీలను రద్దు చేసి పేద,మధ్య తరగతి ప్రజలపై భారం పడకుండా చుడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు నారాయణ, వీరశేఖర్, రాఘవరెడ్డి, పరమేష్, యూసుప్ బాషా, మహబుబ్ బాషా, నూరి పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి ఆలూరు సమస్యలు

ఆలూరు, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆలూరు ప్రాంత సమస్యలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లె శ్రీనివాసులుకు విన్నవించి నట్లు పార్టీ నాయకుడు కురుకుంద రఘురామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం విశాఖపట్నంలోని ఆయన స్వగృహంలో కలిశానన్నారు. మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఉపాధి లేక రైతులు ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని, రహదారులు అధ్వానంగా ఉన్నాయని వివరించినట్లు తెలి పారు. స్పందించిన ఆయన త్వరలో ఆలూ రులో పర్యటిస్తానని, సీఎం చంద్రబా బుతో చర్చించి నిధులు కేటాయించేలా కృషి చేస్తా నని హామీ ఇచ్చినట్లు రఘురామిరెడ్డి తెలి పారు.

నోటిఫికేషన్ విడుదల

దేవనకొండ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి) :సాగునీటి సంఘాలకు నోటిఫికేషన్ వెలువడినట్లు తహసీల్దార్ లోకేశ్వరయ్య తెలిపారు. బుధవారం మాచాపురం, కరివేముల, నేలతలమర్రి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. 14న పోలింగ్ ఉంటుందన్నారు. ప్రత్యేక అధికారులు ఎఈ సోమన్న, ఏవో మున్నెమ్మ, ఏఈ మురళిమోహన్ ఉన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ రజినీ

చిప్పగిరి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీ రజినీ, పార్టీ నాయకులు పోతు రాజు రాముడు, గోవింద్ అన్నారు. బుధవారం చిప్పగి రిలో రూ.40 లక్షలతో చేయనున్న సీసీ రోడ్డు పనులను ప్రారం భించారు. మండలానికి మొత్తం రూ.60 లక్షలు మంజూ రయ్యాయని, రూ.40 లక్షలు పనులు విడుదల య్యాయన్నారు. సుంకన్న, వీరాంజనేయులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

తుగ్గలి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీపీ ఎర్రనాగప్ప, జడ్పీటీసీ పులికొండ నాయక్ ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో హమారా సౌచాలయ్.. హమారా సమ్మాన్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రత పాటించిన తుగ్గలికి చెందిన రత్నయ్య, ఎద్దులదొడ్డికి చెందిన రవి, రాంకొండకు చెందిన ప్రసన్నలక్ష్మిని సన్మానించారు. సూపరింటెండెంట్ మహబూబ్ బాషా, జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం, చంద్ర తదితరులు ఉన్నారు.

రేపటి ర్యాలీకి తరలిరండి


కరపత్రాలు విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న కర్నూలులో నిర్వహించనున్న ర్యాలీకి తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం చెరుకులపాడు గ్రామంలో క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గౌరిగోపాల్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తామన్నారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. కంగాటి వెంకటరామిరెడ్డి, కేఈ.సుభాషిణి, అశోకొరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, మిద్దెరంగడు, జగన్మోహన్‌రెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు కల్పించకపోతే చర్యలు

తుగ్గలి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించకపోతేచర్యలు తప్పవని ఏపీవో హేమసుందర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏపీవో కార్యాలయంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎఫ్ఏలు, సీనియర్ మేట్లకు సమావేశం ఏర్పాటు చేశారు. అడిగగిన వారందరికీ పనులు కల్పించాలన్నారు. కూలీల హాజరులో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈసీ ప్రదీప్ కుమార్, టీఏలు రామాంజనేయులు, రామకృష్ణ, ఫరీదప్ప, చంద్ర, జయరాం ఉన్నారు.

మొలగవల్లిలో పోలీసు బందోబస్తు

ఆలూరు, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొలగవల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం రెండు సామాజిక వర్గాల మధ్య వివాదంతో ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో పోలీసులు అప్రమత్తమై గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశరు. ఇరు వర్గాలపై 160సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి బుధవారం మరోసారి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీలో మహిళలకు సామూహిక మరుగుదొడ్డి నిర్మించాలని కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం కాలనీ మహిళలతో కలిసి మున్సిపల్ కమిషనర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఉన్న మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరి కూలిపోయిందని, మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వేలం వాయిదా

మద్దికెర, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పెరవలి రంగనాథ ఆయం వేలాలు వాయిదా పడ్డాయి. ఈవో వీరయ్య, పర్యవేక్షణాధికారి వెంకటేశ్వర్లు టెంకాయలు, తమలపాకుల వేలాలు నిర్వహించగా, పాటదారులు లేకపోవడంతో వాయిదా వేశారు.

చెరువు సమస్యను పరిష్కరిస్తాం


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మద్దికెర, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎడవలి గ్రామంలో గొంది వెంకన్న చెరువు సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ హుశేన్ సాహెబ్ అన్నారు. గ్రామానికి చెందిన రాధ మునిరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మరికొంత మంది రైతుల ఫిర్యాదు మేరకు బుధవారం చెరువును పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, మొత్తం చెరువు 30 ఎకరాలు విస్తీర్ణంలో ఉందని, తమకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, చెరువు మొత్తం హంద్రీ కాలువతో నిండి పోయిందని తహసీల్దార్ దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన తహసీల్దార్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ తానన్నారు. ఆర్ఐ రవికుమార్, పంచాయతీ సలహాదారులు నంది జయరాముడు, వీఆర్వో రామంజనేయులు తదితరులు ఉన్నారు.

గర్భిణులకు ప్రతి నెల స్కానింగ్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన



పత్తికొండ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు ఉచితంగా స్కానింగ్, వైద్యం అందిస్తున్నామని సూపరింటెండెంట్ డా.కల్పన అన్నారు. ఆమె బుధవారం ఆంధ్రజ్యోతికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందడం లేదన్న విమర్శలున్నాయి?

జ: ఓపీ, సాధరణ సేవల్లో ఇబ్బందులు లేవు. ఆపరేషన్, సర్జరీ కేసులను ప్రథమచికిత్స అనంతరం కర్నూలుకు పంపుతున్నాము. అలాగే రోగులతాగునీటికి

ప్రశ్న: వైద్యులు, సిబ్బంది ఉన్నారా. ఆపరేషన్లు ఎందుకు చేయడం లేదు?

జ: ఆసుపత్రిలో అన్నివిభాగాల వైద్యులు అందరూ అందుబాటులో ఉన్నారు. ఆపరేషన్ థియేటర్‌కు మరమ్మతులు చేశాం, పరికరాల ఏర్పాటు పూర్తి అయింది. , ఆక్సిజన్ పైప్‌లైన్ ఏర్పాటుచేశాం. మహిలలు, చిన్న పిల్లల చికిత్సకు ప్రత్యేక వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: నెలకు ఎన్నికాన్పులు చేస్తున్నారు?

జ: నెలకు సుమారు 30 నుంచి 40 కాన్పులు ఆసుపత్రిలో చేస్తు న్నాం. గర్భిణులకు ప్రతినెల 9వ తేదీన ఉచితంగా స్కానింగ్ చేస్తున్నాం. జాగ్రత్తలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: పరీక్షలకు వచ్చేవారికి సౌకర్యాలు?

జ: స్కానింగ్‌కు వచ్చే గర్భిణులు, అటెండెండ్లకు ఎమ్మెల్యే శ్యాంబాబు సౌజన్యంతో ఆహారం అందిస్తున్నాం.

టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



నందమూరి తారక రామారావు మార్కెట్‌లో బ్యానర్‌తో నిరసన తెలుపుతున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): టమోటా పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంగిట్టుబాటు ధర కల్పించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సత్యన్న డిమాండ్ చేశారు. బుధవారం నందమూరి తారక రామారావు మార్కెట్‌లో రైతులు విక్రయిస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రోడ్లపైనే పారబోసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పట్టణంలో కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతు బజార్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బాలరాజు, కోసిగయ్య, పెద్దయ్య, దస్తగిరి, నాగరాజు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు మెడికల్ క్యాంప్

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరులో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో వెల్‌నెస్ హోమియో క్లినిక్ డాక్టర్ అరుణ్ కందువరం, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పాల్గొని 180 మంది పారిశుధ్య కార్మికులకు ఉచిత హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమిషనర్ గంగిరెడ్డి, మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు పాల్గొన్నారు.

పురోహితుడికి టీటీడీ పురస్కారం



తిరుపతిలో పురోహితులు ఫణీంద్ర జోషిని సన్మానిస్తున్న దృశ్యం

మంత్రాలయం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగభద్ర గ్రామానికి చెందిన పురోహితుడు ఫణీంద్ర జోషికి జోతిష్యశిరోమణి పురస్కార అవార్డును ప్రదానం చేశారు. బుధవారం తిరుమల తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన ఆస్ట్రో సంస్థ మహాసభలో ఫణీంద్ర జోషికి అవార్డుతో పాటు పుస్తకాలు, మెమెంటో, శేషవస్త్రం, ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు. అవార్డు అందుకోవడం పట్ల తుంగభద్ర బ్రాహ్మణ పండితులు అభినందనలు తెలిపారు.

కడిదొడ్డిలో మారెమ్మ దేవర ఉత్సవాలు



కడిదొడ్డిలో మారెమ్మ దేవతకు పూర్ణకుంభాలతో వెళ్తున్న మహిళలు

కోసిగి, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కడిదొడ్డి గ్రామంలో మారెమ్మ దేవత, పెద్దమ్మ, సుంకులమ్మ, దేవమ్మ అమ్మవార్లకు బుధవారం దేవర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాల్లో అమ్మవార్లకు కుంకుమార్చన, పుష్పాలంకరణ, మహామంగళహారతి వంటి పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుంచి కుంభాలతో వెళ్లి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో చిన్నారులు, యువతీ యువకులు కోలాటాల నృత్యాలతో అలరించారు. గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కోసిగి ఎస్ఐ చంద్రమోహన్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు

మంత్రాలయం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో మారెమ్మ దేవర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మారెమ్మ దేవతకు భక్తులు ఊరేగింపుగా వచ్చి పట్టువస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రామాంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

పల్లెల్లో సాగునీటి సంఘాల ఎన్నికల వేడి

- అభ్యర్థులను ప్రకటించి ముందంజలో ఉన్న టీడీపీ
- సంశయంలో వైసీపీ
- ఇరు పార్టీలలో అసంతృప్తి నాయకులను బుజ్జగించే యత్నాలు



గాజులదిన్నె ప్రాజెక్టు

గోనెగండ్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికలు ఇప్పటికి రెండుసార్లు వాయిదా పడ్డాయి. ఇక మూడో సారి ముచ్చటగా బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. దీంతో పల్లెల్లో సాగునీటి సంఘాల ఎన్నికల వేడి రగులుకున్నది. గ్రామాలలో తమ వర్గానికి చెందిన వాడే సంఘం అధ్యక్షుడు కావాలని ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు అధిష్టానాల దగ్గర పట్టుపడుతున్నారు. ఇప్పటికే సాగునీటి సంఘాల ఎన్నికలకు గాను స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి టీడీపీ తరపున పోటీ చేసే డబ్ల్యూఏ ప్రెసిడెంట్లను, టీసీ మెంబర్లను దాదాపు పేర్లను ఖారారు చేశారు. అయితే వైసీపీ నాయకులు కూడా ప్రతి సాగునీటి సంఘానికి పోటీ చేయాల వద్దా అనే సంశయంలో ఉన్నారు. వైసీపీలో కొందరు నాయకులు పోటీ చేయాలని, మరి కొందరు పోటీకి దూరంగా ఉండి ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటుదాములే అంటున్నట్లు సమాచారం. వైసీపీ ముఖ్యులు కొందరు కార్యకర్తలతో ఆ పార్టీ నాయకులు సమాలోచనలు జరుపుతున్నారు. గోనెగండ్ల మండలంలో ఎల్లెల్సీ కింద ఎంఎల్ఎస్‌పీ, పీడీ, డీపీ 86. డబ్ల్యూఏ ప్రెసిడెంట్లు మూడు ఉన్నాయి. అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, డోన్ నియోజకవర్గాలలోని గ్రామాల నుంచి 12 డబ్ల్యూఏ ప్రెసిడెంట్లు 144 టీసీమెంబర్లు ఉన్నాయి. కాగా ఎమ్మిగనూరు నియోజకవర్గం జీడీపీ కింద ఐదు డబ్ల్యూఏ ప్రెసిడెంట్లు ఉన్నాయి. గోనెగండ్ల సెక్షన్ కింద ఉన్న ఎల్లెల్సీ కాలువకు చెందిన మూడు డబ్ల్యూఏ ప్రెసిడెంట్‌లను, ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన జీడీపీ డబ్ల్యూఏ ప్రెసిడెండ్లలకు ఎమ్మెల్యే బీవీ పేరు ఖరారు చేశారు. గోనెగండ్ల సెక్షన్ కింద ఎల్లెల్సీ కాలువ డబ్ల్యూఏకి వైసీపీ నుంచి పెద్దగా పోటీ లేకపోయినా జీడీపీ కింద ఉన్న ఐదు డబ్ల్యూఏ ప్రెసిడెంట్లకు మాత్రం పోటీ తీవ్రంగా ఉంటుందని ఆయకట్టు రైతులు అంటున్నారు. టీడీపీ నుంచి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆశీస్సులు ఉన్నవారే గెలుపొందే అవకాశాలు ఉన్నాయి. సాగు నీటి సంఘాల ఎన్నికల పట్ల మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అంతగా ఆసక్తి చూపడం లేదని వైసీపీ నాయకులే అంటున్నారు. ఇక బుట్టారేణుక తో మాట్లాడి నేడోరేపో తమ అభ్యర్థులను పేరు ప్రకటిస్తామని వైసీపీ మండల నాయకులు తెలుపుతున్నారు. ఈనెల 14న ఎల్లెల్సీ సాగునీటి సంఘాలకు గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయం, టీబీపీ కార్యాలయంలో ఎన్నికలు జరుతాయి. అలాగే గాజులదిన్నె సాగునీటి సంఘాలకు గాజులదిన్నె ప్రాజెక్ట్ ఇరిగేషన్ కార్యాలయం ఎన్నికలు జరుతున్నట్లు అధికారులు తెలిపారు.

సాగు నీటి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

మంత్రాలయం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సాగు నీటి సంఘాల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ ఎస్. రవి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మైనర్, మేజర్ సాగునీటి ఎన్నికల్లో అవకతవకలు జరగకుండా ప్రభుత్వం సూచించిన మూడు పద్ధతుల్లో కొనసాగించాలన్నారు. ఎన్నికలపై నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సమావేశంలో ఎంపీడీవోలు శోభారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకట్రాముడు, ఎస్ఐ పరమేష్ నాయక్, వర ప్రసాద్, పుల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్లు జీకే గురురాజరావు, సరస్వతి, ఆర్ఐ ఆదాం, వీఆర్వోలు భీమన్న గౌడు, రాజు, నర్సప్ప, భీముడు, ప్రభాకర్ పాల్గొన్నారు.

తుగ్లక్‌ను ఒక్క బటన్ నొక్కి సాగనంపారు

- రెవెన్యూ సదస్సులో ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం
- ఎన్టీఆర్, బీవీ విగ్రహాలు ఏర్పాటు చేసి పేదలకు పట్టాలు ఇస్తాం
- కడిమెట్లలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు/రూరల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): తుగ్లక్‌ను ప్రజలు ఒక్క బటన్ నొక్కి ఇంట్లో కూర్చోపెట్టారని గత వైసీపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి అధ్యక్షతన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీవీ హాజరై మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రీ సర్వే పేరుతో ప్రజలు, రైతుల మధ్య తగాదాలు సృష్టించిందన్నారు. మన తాతలు సంపాదించిన భూములకు గత ప్రభుత్వంలో జగన్ తన ఫొటోను వేసుకున్నారని, ఆ ఆస్తి ఆయన సంపాదించిందా అని ప్రశ్నించారు. ఇది చాలదన్నట్లు రీ సర్వే తరువాత రాళ్లకు సైతం బొమ్మలు వేసుకుని ప్రజాధనాన్ని లూటీ చేశారన్నారు. భూ తగాదాలు శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచించి రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం కడిమెట్లలో ఇంటింటికి తిరిగి గ్రామస్థుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. వైసీపీ నాయకులు తొందర పడాల్సిన అవసరం లేదని ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి అన్నారు.వైసీపీ నాయకులు మూడు, ఆరునెలలకు ఒకసారి వచ్చి రైతులగురించి మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వైసీపీ నాయకుల మాటలను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషఫణి, ప్రత్యేక అధికారి విజయ్ కుమార్, సబ్‌రిస్ట్రార్ శ్రీనివాసులు, టీడీపీ మండల నాయకులు విరుపాక్షి రెడ్డి, చెన్నారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మురళీ, పార్లపల్లి మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి, సోమేశ్వరరెడ్డి, డీలర్ ఈరన్న, జగదీష్‌లు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

రెవెన్యూ సదస్సులో వెల్లువెత్తిన వినతులు

- జిల్లాలోనే వినతులలో మొదటి స్థానంలో నిలిచిన కడిమెట్ల పంచాయతీ



వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీవి జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు రూరల్, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో వినతులు వెల్లువెత్తాయి. తహసీల్దార్ శేషఫణి ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. అత్యధికంగా 186 రెవెన్యూ సమస్యలు, దాదాపు 400కు పైగా పింఛన్లు, రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు వినతులు అందజేశారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, ప్రత్యేకాధికారి వరప్రసాద్, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు విరూపాక్షి రెడ్డి, చెన్నరెడ్డి, బాలరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాళ్లదొడ్డి చెన్నరెడ్డి, మురళి, చంద్ర, మాజీ ఎంపీపీ శంకరయ్య, శంకర్ గౌడ్, పార్లపల్లి మల్లికార్జున, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్, రాఘవేంద్ర, కేటీ వెంకటేశ్వర్లు, అధికారులు పీఆర్ డీఈ చంద్రశేఖర్, ఏఈ జయన్న, నందవరం, ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి



గోనెగండ్లలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న తహసీల్దార్ కుమారస్వామి

గోనెగండ్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ కుమారస్వామి అన్నారు. బుధవారం గోనెగండ్లలోని పంచాయతీ కార్యాలయం దగ్గర రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ రీ సర్వే డీటీ శిరిష, జనార్దన్ రావు, ఆర్ఐ రామకృష్ణ, మలాంగ్, సుబాన్, అనిల్ పాల్గొన్నారు.

మంత్రాలయం: మంత్రాలయం మండలంలోని పరమాన్‌దొడ్డి తండాకు చెందిన గంగ నాయక్ చేపట్టిన దీక్ష బుధవారం విరమించారు. తహసీల్దార్ ఎస్.రవి, ఎస్ఐ పరమేష్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్లు జీకే గురురాజరావు, సరస్వతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్, సుగాలి నాయక్, హనుమంతు నాయక్, ఈఆర్వో రాజు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ నెల 2న కుటుంబంతో సహా తమ భూమి మాకు ఇప్పించాలని పది రోజులుగా దీక్ష చేపట్టారు. దాంతో న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ఆదాం, వీఆర్వోలు భీమన్నగౌడు, భీముడు, నరసప్ప పాల్గొన్నారు.

కౌతాళం: గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని తమ భూసమస్యలు పరిష్కరించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుడికంబాలి, మరళి గ్రామాలలో డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, మండల సర్వేయర్ బసవరాజు స్వామి, వీఆర్వో నాగార్జున, రైతులు ఉన్నారు.

నందవరం: గ్రామ సభల ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రత్యేక అధికారి రమణారెడ్డి, తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని ముగతి గ్రామంలో ఆర్ఐ జర్మియా ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. దాదాపు 63 అర్జీల వచ్చాయి. కార్యక్రమంలో సర్పంచ్ విరూపాక్షిరెడ్డి, టీడీపీ నాయకులు ఈరన్నగౌడు, భార్గవ్‌యాదవ్, వీఆర్వోలు రఘు, చక్రవర్తిగౌడు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న దృశ్యం

కౌతాళం, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఆపద సమయంలో బాధిత కుటుంబానికి బీమా అండగా నిలుస్తుందని సింగిల్ విండో సొసైటీ పర్సనల్ ఇన్‌చార్జి రామరాజు తెలిపారు. కౌతాళం గ్రామానికి చెందిన రఘురామ అనే రైతు సొసైటీలో పంట రుణం, జనతా యాక్సిడెంట్ పాలసీ(జేఏపీ) తీసుకున్నారు. ప్రమాదవశాత్తు రైతు మృతి చెందడంతో నామినీ అయిన అనితకు బుధవారం విండో కార్యాలయంలో రూ. 2లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వెంకటేష్ సిబ్బంది శివరామ, బసవరాజు, బాషా ఉన్నారు.

నేలకొరిగిన వరి పంట..



పెద్దకడబూరు ,డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): గత వారం రోజులు క్రితం తుఫాను కారణంగా వరి పంటలు నేలవాలాయి. కోత దశలోని వరి పంటలు నేలకు వాలడంతో రైతులు ఆందోళనలు చెందుతున్నారు. రాగిమాన్ దొడ్డి, పెద్దకడబూరు, గంగులపాడు, దొడ్డిమేకల గ్రామాల్లోని రైతులుకు చెందిన వరి పంటలు పూర్తిగా నేలవాలాయి. పంటను మిషన్లతో కోయలేని పరిస్థితి నెలకొంది.

సమస్యలు పరిష్కరించాలి



సమ్మె చేస్తున్న కార్మికులు

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఏడవ రోజు సమ్మె కొనసాగించారు. ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ సర్కిల్, ఆదోని బైపాస్ రోడ్డు మీదుగా శివ సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట సమ్మెకు కూర్చున్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి అనిఫ్, భారత రైతు కూలీ సంఘం నాయకులు ఏసేపు, చేనేత కార్మిక సంఘం నాయకులు నీలకంఠ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నరసప్ప, విజయ్‌కుమార్, శ్రీరాములు, బాలాజి, పంపాపతి, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ పూజలు

గోనెగండ్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లలోని వీరభద్ర స్వామి దేవాలయంలో రేపటి నుంచి భద్రకాళిదేవి, వినాయకస్వామి, నందీశ్వరస్వామి, విగ్రహ, ఆలయ గోపుర కలశ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వీరశైవమఠం పీఠాధిపతి శివయ్య స్వామి, సురేషబాబు, తెలిపారు. పూజలు షాపూర్ జగద్గురు గిరిమల్లేశ్వర శివాచార్య మహా స్వామి చేయనున్నట్లు వెల్లడించారు. 13,14 తేదీల్లో ప్రత్యేక పూజలు, 15న విగ్రహాల ప్రతిష్ఠ చేయనున్నట్లు వివరించారు. అలాగే గోనెగండ్లలోని సూర్యవంకలో వినాయక దేవాలయంలో కలశ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీసీ పనులు ప్రారంభం



పూలచింతలో పనులు ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

నందవరం, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూలచింత గ్రామం కురవ వీధిలో సీసీ పనులను బుధవారం సర్పంచ్ అక్కామాంబదేవి, మఠం బండేగురు స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. కురవ వీధిలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్‌సీ కాలనీలో రూ. 8 లక్షలతో గోకుల షెడ్ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బీవీ కృషి చేస్తున్నారని అన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ

గోనెగండ్ల, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు సూచించారు. బుధవారం గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మండలంలో క్రైం రేటును అడిగి తెలుసుకున్నారు. ఏఏ గ్రామాల్లో నేరాలు అధికంగా జరుగుతున్నాయి, అందుకు గల కారణాలను సీఐని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్షన్ జోన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పికెట్‌లను నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామాలలో మట్కా, జూదం, కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలన్నారు. అలాగే స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ గంగాధర్, సిబ్బంది వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే



పోస్టరును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మంత్రాలయం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. ఈ నెల 13న కలెక్టరేట్ ముందు చేపడుతున్న నిరసన పోస్టర్లను బుధవారం రాత్రి తన నివాసమైన రాంపురంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నిరసన గళం విప్పుతూ అన్నదాతలకు అండగా ఉండాలని ఉద్దేశంతో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రైతులు, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి మురళిరెడ్డి, రఘు, ఈరన్న, మారెప్ప, రాఘవేంద్ర, కృష్ణయ్య, భీమన్న, నరసప్ప పాల్గొన్నారు.

రాఘవేంద్రుడి సన్నిధిలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్



శ్రీమఠంలో ప్రదక్షిణలు చేస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

మంత్రాలయం, డిసెంబరు 11(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు బుధవారం దర్శించుకున్నారు. మహాముఖ ద్వారం వద్ద మఠం మేనేజర్లు వెంటేష్ జోషి, శ్రీపతి ఆచార్, నరసింహామూర్తి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల నిజ బృందావనంకు పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆశీర్వదించారు. వీరి వెంట ఏఏఓ మాధవశెట్టి, ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ జయరామ నాయుడు, అనంతస్వామి, ప్రకాశ్ ఆచార్, పవన్‌ఆచార్, వ్యాసరాజార్, జయతీర్థ ఆచార్, రంగస్వామి,గోపాల్, సూర్యప్రకాష్, ఇజ్రాయేల్, నరసింహ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక డిమాండ్ చేశారు. 13న కలెక్టరేట్ ముందు చేపట్టనున్న నిరసన కార్యక్రమం పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని స్థానిక కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి ప్రభుత్వంపై రైతులతో కలిసి ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. నిరసనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వై రుద్రగౌడ్, బీఆర్ బసిరెడ్డి, సునీల్, నజీర్, నాగేషప్ప, కేశన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

మంత్రాలయం, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణం గ్రామానికి దూరంగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని సూగూరు గ్రామానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం దళిత కాలనీవాసులు నాగరాజు, హనుమన్న, గాబ్రియేలు, నరసింహులు, తోటయ్య, రాజులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అందరికి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సుజ్ఞానం, ఇజ్రాయేలు, అంజినప్ప, జకరయ్య, ప్రభాకర్, ఆనంద్, రాజు, ఎర్రన్న, ఈరన్న పాల్గొన్నారు.